www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -98 గురువారం 23 జులై 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## నీట్‌పై చర్చకు సిద్ధం..

### రాజకీయాలు చేయెుద్దు: కేంద్రం

- విద్యార్థుల అంశంపై రాజకీయాలు వద్దని నడ్డా సూచన
- ఎన్డీయేతర రాష్ట్రాల్లోనూ పేపర్ లీకులు జరిగాయన్న మంత్రి
- ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో చర్చకు రావాలని పిలుపు
- సోనమ్ వాంగ్‌చుక్ దీక్ష విరమించాలని కోరిన నడ్డా
- ప్రధాన్ రాజీనామాపై సభలోనే చర్చించాలని సూచన

**న్యూఢిల్లీ,జూలై 22: (ప్రజావినికిడి):**
నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం, విద్యార్థుల ఆందోళనలపై పార్లమెంట్‌లో సుదీర్ఘ చర్చకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించొద్దని ప్రతిపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సూచించారు.బుధవారం మీడియాతో మాట్లాడిన నడ్డా.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం నీట్ అంశాన్ని

మిగతా 2లో.



## పదేళ్లలో 152 పేపర్ లీక్ కేసులు

- ఒక్క దాంటలో కూడా దోషులను తేల్చలేదు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే
- ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాల్సిందే
- మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ డిమాండ్



2లో.

## సిసిఐ పునరుద్ధరణపై మీ వైఖరి ఏంటి

- జిల్లా అభివృద్ధికి సిమెంట్ ఫ్యాక్టరీ అతి ముఖ్యం
- సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ నేత కెటిఆర్ లేఖ



**హైదరాబాద్, (ప్రజావినికిడి):**
ఆదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ పునరుద్ధరణపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఆదిలాబాద్ అభివృద్ధికి సీసీఐ పునరుద్ధరణ కీలకమని.. రూ.250 కోట్ల రాష్ట్ర వాటాతో పునరుద్ధరణ సాధ్యమేనని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపకపోవడమే జాప్యానికి కారణమన్న కేటీఆర్ సీసీఐ పునరుద్ధరణపై రేవంత్ ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో చేసిన ప్రతిపాదనలను ప్రస్తావించారు. ఆదిలాబాద్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. రెండున్నరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ చిత్త శుద్ధి లోపం వల్లే జాప్యం జరిగిందని.. సీసీఐపై ఆరు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇటీవలే సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,

మిగతా 2లో.

# మోడీపై పోరాటానికి కాంగ్రెస్ సిద్ధం

**: కొడంగల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నాలో సీఎం రేవంత్‌రెడ్డి**



- మోడీ క్షమాపణ చెప్పాలి
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించాలి
- విద్యార్థులపై పాశవిక దాడిని ఖండిస్తున్నాం
- ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనా అవకతవకలు..
- ఆయనను గద్దె దించి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుందాం




**కొడంగల్ ((ప్రజావినికిడి):**
దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ క్షమాపణ చెప్పి.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీక్‌పై పోరాటం చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా

మిగతా 2లో.

## నీతి ఆయోగ్ సీఈవోగా అనురాగ్ జైన్ నియామకం

- రెండేళ్లపాటు సీఈవోగా బాధ్యతలు నిర్వహణ
- 1989 బ్యాచ్ మధ్యప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి
- కేంద్రం, రాష్ట్రాల్లో నాలుగు దశాబ్దాల పరిపాలనా అనుభవం
- విధానాల రూపకల్పన, అమలులో కీలక బాధ్యతలు
- 'వికసిత్ భారత్' లక్ష్యాలకు నాయకత్వం




2లో.

## అదనపు ధాన్యం కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్

- తెలంగాణ రైతులకు కేంద్రం గుడ్ న్యూస్
- 8 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లకు ఆమోదం
- సేకరించే ధాన్యం 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంపు
- ప్రధాని మోదీకి కృతజ్ఞత తెలిపిన కేంద్రమంత్రులు



**న్యూఢిల్లీ,జూలై 22(ప్రజావినికిడి):**
తెలంగాణ రైతులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్రంలో అదనపు పరిమాణంలో వరి ధాన్యాన్ని సేకరించేందుకు కేంద్రం ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. రబీ సీజన్‌కు సంబంధించి

మిగతా 2లో.

## "మా సమయం వృథా చేయెుద్దు"

- : విద్యార్థుల నిరసనపై పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం
- విద్యార్థుల నిరసనపై పోలీసుల చర్యను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్
- తక్షణ విచారణకు నిరాకరించిన సుప్రీంకోర్టు ధర్మాసనం

**న్యూఢిల్లీ,(ప్రజావినికిడి):**
జాతీయ స్థాయి పరీక్షల్లో అవకతవకలపై విద్యార్థులు చేపట్టిన 'చలో సంసద్' నిరసన సందర్భంగా పోలీసుల చర్యను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై తక్షణ విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. పిటిషనర్ తరఫు న్యాయవాది ఈ అంశాన్ని ప్రస్తావించగా, "మా సమయం వృథా చేయెుద్దు" అంటూ భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్

మిగతా 2లో.



## రాష్ట్రంలో పవర్ కట్ అనేదే లేదు

- 'ఎల్ నినో' షాక్‌ను తట్టుకున్న విద్యుత్ వ్యవస్థ
- 2 వేల మెగావాట్ల నిరంతరాయంగా విద్యుత్ సరఫరా
- దేశంలోనే తొలిసారిగా 'ఎలక్ట్రిసిటీ ఆంబ్యులెన్స్'
- అప్పుల రీస్ట్రక్చరింగ్‌తో డిస్కంలను నంబర్-1గా తీర్చిదిద్దే ప్రణాళికలు
- ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష




**హన్మకొండ, ((ప్రజావినికిడి):**
'ఎల్ నినో' ప్రతికూల వాతావరణ ప్రభావంతో వర్షాకాలంలోనూ వేసవిని తలపించిన విద్యుత్ డిమాండ్, పడిపోయిన జల విద్యుత్ ఉత్పత్తితో ఒకేసారి పడిన 7,000 మెగావాట్ల అదనపు భారాన్ని తెలంగాణ విద్యుత్ వ్యవస్థ అత్యంత సమర్థవంతంగా తట్టుకుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. సాధారణంగా వర్షాకాలంలో 11,000 మెగావాట్లుగా ఉండే పీక్ డిమాండ్ అనూహ్యంగా 16,500 మెగావాట్లకు చేరడం, మరోవైపు సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేక 2,000 మెగావాట్ల జల విద్యుత్ (హైడల్ పవర్) నిలిచిపోవడం డిస్ట్రిబ్యూషన్

మిగతా 2లో.

## కాంగ్రెస్, బిజెపి పోటాపోటీ ఆందోళనలు




- లోక్‌భవన్ ముట్టడికి కాంగ్రెస్ యత్నం -గాంధీభవన్ ముట్టడికి బిజెపి నేతల దూకుడు
- ఇరువర్గాల పరస్పరం దాడులతో ఉద్రిక్తత -రంగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేసిన పోలీసులు
- నగరంలో పలువురు కాంగ్రెస్, బిజెపి నేతల అరెస్ట్

**హైదరాబాద్, (ప్రజావినికిడి):**
కాంగ్రెస్, బీజేపీ ఆందోళనలతో బుధవారం హైదరాబాద్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లోక్‌భవన్ ముట్టడికి పిలుపునివ్వగా, మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ నివాసం ఎదుట కాంగ్రెస్ చేపట్టిన నిరసనను ఖండిస్తూ బీజేపీ నాయకులు

మిగతా 2లో.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# “మా సమయం వృథా చేయొద్దు”

**మొదటిపేజీ తరువాయి**

నేతృత్వంలోని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. ఇవాళ ఉదయం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు ఈ పిటిషన్ వచ్చింది. విద్యార్థులపై పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని, అందుకు సంబంధించిన వీడియో ఆధారాలు తన వద్ద ఉన్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాటిని పరిశీలించి, రేపు (గురువారం) విచారణ చేపట్టాలని అభ్యర్థించారు. దీనిపై స్పందించిన సీజేఐ.. “మేము వీడియోలు చూడాలనుకోవడం లేదు. వాటిని చూసే సమయం మాకు లేదు. మీ, మా సమయాన్ని వృథా చేయొద్దు” అని స్పష్టం చేస్తూ తక్షణ విచారణ అభ్యర్థనను తోసిపుచ్చారు. జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థ (ఎన్‌టీఏ) ఆధ్వర్యంలో జరిగిన నీట్ వంటి పరీక్షల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ‘కాక్రోచ్ జనతా పార్టీ’ (సీజేపీ) ఆధ్వర్యంలో విద్యార్థులు, యువత జులై 20, 21 తేదీల్లో ‘చలో సంసద్’ కార్యక్రమం చేపట్టారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభం రోజున జంతర్ మంతర్ వద్ద ఈ నిరసన చేపట్టగా, అది ఉద్రిక్తంగా మారింది.

పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను అడ్డుకునేందుకు భద్రతా సిబ్బంది ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో పాటు, బాష్పవాయువు ప్రయోగించారు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులు, భద్రతా సిబ్బంది గాయపడినట్లు సమాచారం. అయితే, ఆందోళనకారులు హింసాత్మకంగా, అదుపు తప్పి ప్రవర్తించారని ఢిల్లీ పోలీసులు ఆరోపించారు.

ఇదే అంశంపై దాఖలైన పిటిషన్‌ను నిన్న ఢిల్లీ హైకోర్టు కూడా అత్యవసరంగా విచారించేందుకు నిరాకరించింది. ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీకే ఉపాధ్యాయ నేతృత్వంలోని ధర్మాసనం, “ఇలాంటి అన్ని విషయాల్లోకి కోర్టును లాగొద్దు” అని వ్యాఖ్యానిస్తూ పిటిషన్‌ను తిరస్కరించింది.

ఇప్పుడు సుప్రీంకోర్టు కూడా ఇదే తరహాలో స్పందించడం చర్చనీయాంశంగా మారింది. సుప్రీంకోర్టు, ఢిల్లీ హైకోర్టు రెండూ తక్షణ విచారణకు నిరాకరించడంతో పిటిషనర్లు ఇప్పుడు సాధారణ రిజిస్ట్రీ ప్రక్రియ ద్వారా తమ పిటిషన్ ఎప్పుడు విచారణకు వస్తుందో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# రాష్ట్రంలో పవర్ కట్ అనేదే లేదు

**మొదటిపేజీ తరువాయి**

వ్యవస్థపై తీవ్రమైన షాక్ లాంటి ఒత్తిడిని తెచ్చిందన్నారు. అయినప్పటికీ, విద్యుత్ సిబ్బంది అహర్నిశలు శ్రమించి, ముందుచూపుతో పక్కా ప్రణాళికలను అమలు చేయడం వల్లే ఈ సంక్లిష్ట పరిస్థితులను దాటుకొని ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా ఉచిత, నాణ్యమైన విద్యుత్‌ను అందించగలుగు తున్నామన్నారు. హనుమకొండలోని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో విద్యుత్ రంగ ప్రగతిపై ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు సీఎండీ వరుణ్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ కాళేశ్వరం, దేవాదుల, సీతారామ వంటి బృహత్తర ఎత్తిపోతల పథకాలతో పాటు వర్షాభావంతో రైతులు బోర్ వెల్స్ ఎక్కువగా వాడటం వల్ల పెరిగిన విద్యుత్ అవసరాలను ప్రభుత్వం విజయవంతంగా మేనేజ్ చేసిందన్నారు. విద్యుత్ సేవా ప్రమాణాలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు దేశంలోనే ప్రథమంగా తెలంగాణలో ఎలక్ట్రిసిటీ అంబ్యులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించారు. గతంలో వైద్యారోగ్య శాఖలో 108 అంబ్యులెన్స్ సేవలు తీసుకొచ్చిన తరహాలోనే, ఇప్పుడు విద్యుత్ అత్యవసర సమస్యల కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, నిచ్చెనలు, వైర్లతో పాటు నిపుణులైన ఇంజనీర్లు నిరంతరం అందుబాటులో ఉండేలా ఈ వాహనాలను రంగంలోకి దించామన్నారు. వినియోగదారులు ఉచిత టోల్ ఫ్రీ నంబర్1912 కు ఫోన్ చేయగానే, కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికత ద్వారా సమాచారాన్ని స్వీకరించి, ఆటోమేటిక్‌గా క్షణాల్లో సమాచారాన్ని అంబ్యులెన్స్ సిబ్బందికి చేరవేస్తుందని... మెసేజ్ ఆధారంగా అంబ్యులెన్స్ నిమిషాల వ్యవధిలోనే ఘటనా స్థలానికి చేరుకుని సమస్యను తక్షణమే పరిష్కరిస్తుందని వివరించారు. విద్యుత్ వ్యవస్థకు మూలస్తంభాలైన లైన్‌మెన్లు, ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందని ఉద్ఘాటిస్తూ... విధి నిర్వహణలో అనుకోకుండా ప్రమాదం జరిగి సిబ్బంది మరణిస్తే ఆ కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు రూ. 1.20 కోట్లు బీమా సౌకర్యాన్ని కల్పించామని తెలిపారు.

# మొద్దునిద్ర పోతున్న ప్రభుత్వాన్ని తట్టి లేపాల్సిందే

**మొదటిపేజీ తరువాయి**

నిరసన తెలిపితే పాశవికంగా దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై పోలీసుల దాడిని, కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొడంగల్‌లో భారీ నిరసనా ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. రాహుల్ గాంధీపై జరిగిన దాడి చిత్రాలతో కూడిన బ్యానర్‌తో ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులతో కలిసి సీఎం కాలినడకన అంబేద్కర్ చౌరస్తాకు చేరుకున్నారు. అక్కడ మహనీయులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు. నీట్ పేపర్ లీక్‌తో బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకంగా మార్చిందని ఆరోపించారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రశ్నాపత్రాలను అమ్ముకుని బీజేపీ నాయకులు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా విద్యార్థులు చేపట్టిన నిరసనకు రాజకీయాలకు అతీతంగా ఆయా పార్టీలు మద్దతు తెలిపాయన్నారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేసి, నీట్ పేపర్ లీక్ చేసిన బాధ్యులను జైల్లో పెట్టాల్సింది పోయి.. విద్యార్థులపై పాశవికంగా దాడి జరుపుతారా అని ప్రశ్నించారు. విద్యార్థినులపై దుర్మారంగా దాడి చేయడమే కాకుండా.. విద్యార్థుల తలలు పగులగొట్టారని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా విద్యార్థులకు మద్దతుగా



రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ప్రధాని ఇంటి ఎదుట శాంతియుతంగా నిరసన తెలిపితే వారిపై పాశవికంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఈ దాడిలో రాహుల్ గాంధీ రక్తం నేలకు చిందిందని, దేశం కోసం రక్తం చిందించడం గాంధీ కుటుంబానికి కొత్త కాదని గుర్తు చేశారు. ఆంగ్లేయులతో పోరాడి తరిమికొట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు.

**దేశాన్ని దోచుకుంటున్న నరేంద్ర, ధర్మేంద్ర**

ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఇద్దరూ కలిసి దేశాన్ని దోచుకుంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ అని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో 2019లో ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనా అవకతవకలకు పాల్పడిందని గుర్తు చేశారు. ఆ సంస్థ 27 మంది విద్యార్థుల ప్రాణాలు బలిగొందని తెలిపారు. అనుభవం, అర్హత లేకపోయినా రాజకీయ ఒత్తిళ్లతో ఆనాడు కేటీఆర్ తన బినామీ సంస్థ గ్లోబరీనాకు ప్రాజెక్టును అప్పగించారన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణలో పప్పులు ఉడకవని గ్లోబరీనా సంస్థ కోఎంప్ట్ ఎడ్యుటెక్‌గా పేరు మార్చుకుని గ్లోబరీనా సంస్థ కేంద్రం వద్దకు వెళ్లిందన్నారు. ఢిల్లీ బీజేపీ నేతలతో మాట్లాడుకుని వాళ్లకు కేటీఆర్ కాంట్రాక్టు ఇప్పించారని తెలిపారు. దీంతో నీట్ పరీక్ష నిర్వహించడంతో అవకతవకలకు పాల్పడొచ్చన ధైర్యం వాళ్లకు వచ్చిందన్నారు. బీజేపీ దేశాన్ని దోచుకుంటుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. విద్యార్థులు, యువత పక్షాన నిలిచి.. మోడీపై పోరాటానికి సిద్ధంగా ఉందన్నారు. అందరం కలిసి పోరాడి మోడీని గద్దె దించి రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మెన్లు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదేళ్లలో 152 పేపర్ లీక్ కేసులు

**న్యూఢిల్లీ,జూలై 22: (ప్రజావినికిడి):**

గత 10 ఏళ్లల్లో 152 పేపర్ లీక్ ఉదంతాలు వెలుగు చూశాయని కాంగ్రెస్ నేత, లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒక్క కేసులో కూడా దోషులు ఎవరో తేలలేదని అన్నారు. నీట్ పేపర్ లీక్ ఉదంతంపై ఉద్యమిస్తున్న యువతకు మద్దతుగా రాహెల్ గాంధీ బుధవారం ఏర్పాటు చేసిన పత్రికాసమావేశంలో కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థ మొత్తం రిగ్గింగ్ బారిన పడిందని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పనితీరు అసమర్థంగా, అవినీతిమయంగా ఉందని ఆరోపించారు. ఆయన రాజీనామా చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఆయన రాజీనామాకు విద్యార్థులు పట్టుబడుతున్నారని, ఇది సరైన డిమాండేనని వ్యాఖ్యానించారు. ఈ దుస్థితికి ప్రతిబింబంగా మారిన ధర్మేంద్ర ప్రధాన్ తప్పుకోవాల్సిందేనని తేల్చి చెప్పారు. గత పదేళ్లల్లో సుమారు 152 పేపర్ లీక్ ఉదంతాలు వెలుగు చూశాయి. అంటే.. సగటున వారానికి ఒక పేపర్ లీక్ జరిగింది. కోట్ల మంది విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడింది. కానీ ఒక్క కేసులో కూడా దోషులెవరో తేలలేదు. ఇలా ఎందుకు జరిగిందని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఒకప్పుడు దేశానికి సంపదగా ఉన్న విద్యారంగం ఎన్డీయే పాలనలో ధ్వంసమైందని రాహుల్ గాంధీ ఆరోపించారు. పేద, మధ్యతరగతి వర్గాలకు విద్య భారంగా మారిందని చెప్పారు. కోచింగ్‌పై నీట్ అభ్యర్థుల వార్షిక ఖర్చు రూ. 1.32 లక్షల కోట్లని అన్నారు. ఇది విద్యారంగం వార్షిక బ్జడెట్ రూ. 1.42 లక్షల కోట్లకు దాదాపు సమానమని వ్యాఖ్యానించారు. సంపన్నుల కోసమే ఉద్దేశించిన ఈ వ్యవస్థలో పేదలకు స్థానం లేదని అన్నారు. సోమవారం నిరసనల సందర్భంగా విద్యార్థులపై లాఠీ చార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధాని మోదీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పాల్సిందేనని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. విద్యార్థుల విషయంలో ఏం జరుగుతోంది. పారదర్శకమైన విద్యా వ్యవస్థ కావాలని యువత కోరుతోంది. కానీ, ఈ ప్రభుత్వం శాంతియుతంగా నిరసనలు చేస్తున్న వారిపై లాఠీఛార్జ్ చేయించింది. మధ్యతరగతి కుటుంబాలకు చదువు ఆర్థిక భారంగా మారింది. విద్యపై రూ. 1.4లక్షల కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు కేంద్రం చెబుతోంది. కానీ, గత దశాబ్ద కాలంలో దేశవ్యాప్తంగా 152 పరీక్షల పత్రాలు లీక్ అయ్యాయి. దీని వల్ల 7.50కోట్ల మంది విద్యార్థులు నష్టపోయారు. విద్యార్థులు ఎంత బాధపడుతున్నా.. ఈ ప్రభుత్వం లెక్కచేయట్లేదు. ఈ పేపర్ లీకేజీ ఘటనల్లో ఇప్పటివరకు శిక్షపడిన నేరస్థుల సంఖ్య సున్నా అని రాహుల్ విమర్శించారు. దేశ యువతకు ఉద్యోగాలు లేవు. విద్యార్థుల ఆశలు, ఆకాంక్షలను ఈ ప్రభుత్వం నాశనం చేస్తోంది. మన దేశంలో చైనా వస్తువుల సంఖ్య పెరిగింది. పరిశ్రమలు మూతపడుతున్నాయి. బ్యాంకులను బడా వ్యాపారులు లూటీ చేస్తున్నారు. ఏఐ వల్ల కార్పొరేట్ రంగంలో ఉద్యోగాలు పోతున్నాయి. కేంద్రం విధానాల వల్ల పేదలు, విద్యార్థులు నష్టపోతున్నారు. విద్యార్థులంటే మనకు శత్రువులు కాదు. ఈ దేశ భవిష్యత్తు అన్న విషయం కేంద్రం గుర్తుంచుకోవాలని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రిగా ధర్మేంద ప్రధాన్ పూర్తిగా విఫలమయ్యారు. లీకేజీకి బాధ్యత వహిస్తూ ఆయన రాజీనామా చేయాలని యువత డిమాండ్ చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి జవాబుదారీతనాన్ని యువత కోరుకుంటోంది. ఆందోళన చేస్తోన్న యువతపై దాడి చేసిన వారికి శిక్ష పడాలని కోరుతోంది. ఇక, ఈ వైఫల్యాలకు గానూ ప్రధాని క్షమాపణలు చెప్పాలని వారు కోరుతున్నారు. విద్యార్థుల డిమాండ్లకు మేం పూర్తి మద్దతు ప్రకటించాం అని రాహుల్ వెల్లడించారు. విద్యార్థుల ఆందోళనను మేం రాజకీయాలకు వాడుకోవట్లేదు. ప్రతిపక్ష నేతగా ప్రజల గళం వినిపించడం నా బాధ్యత. దీనిపై పార్లమెంట్‌లో మాట్లాడేందుకు కేంద్రం అవకాశం ఇవ్వట్లేదు. అందుకే విద్యార్థులకు మద్దతుగా వీధుల్లోకి వచ్చాం. నిన్న నిరసనల్లో నా పట్ల జరిగిన దానికి బాధపడటం లేదు. విద్యార్థులకు జరుగుతోన్న నష్టం విషయంలోనే బాధగా ఉంది. పరీక్షల విధానంలో మార్పులు రావాలి. ప్రజల కోసం ఎన్ని దెబ్బలు తినేందుకైనా నేను సిద్ధం అని కాంగ్రెస్ ఎంపీ తెలిపారు

## అదనపు ధాన్యం కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్

**మొదటిపేజీ తరువాయి**

అదనంగా మరో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్రం ఆమోదం తెలిపింది. సవరించిన అంచనాల ప్రకారం, మొత్తం సేకరణ పరిమితిని 35 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ధాన్యం కొనుగోలు కోటాను పెంచినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రంలో ధాన్యం సేకరణ ప్రక్రియ మరింత సులభతరం కానుంది. దీనివల్ల రైతులకు గిట్టుబాటు ధర లభించడమే కాకుండా, ధాన్యం నిల్వ, రవాణా పరంగా ఎదురయ్యే సవాళ్లు కూడా తగ్గుతాయని అధికారులు భావిస్తున్నారు. వరి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ కీలక రాష్ట్రాల్లో ఒకటిగా ఉంది. కేంద్రం నుంచి ఇలాంటి సానుకూల నిర్ణయం వెలువడటం వల్ల మార్కెట్లు స్థిరంగా ఉండే అవకాశం ఉంది. ఫలితంగా రైతులు ఆందోళనతో తమ పంటను తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి తలెత్తదు. ప్రస్తుత సీజన్‌లో రైతులకు మేలు చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. అదనపు ధాన్యం సేకరణ ప్రక్రియ, గడువు తదితర అంశాలపై త్వరలోనే పూర్తిస్థాయి స్పష్టత రానుంది.

## నీతి ఆయోగ్ సీఈవోగా అనురాగ్ జైన్ నియామకం

సీనియర్ ఐఏఎస్ అధికారి అనురాగ్ జైన్‌ను నీతి ఆయోగ్ కొత్త ముఖ్య కార్యనిర్వాహక అధికారి (సీఈవో)గా కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు కేంద్ర మంత్రివర్గ నియామకాల కమిటీ (ఏసీసీ) ఆమోదం తెలిపింది. ఆయన రెండేళ్లపాటు లేదా తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఈ బాధ్యతలు నిర్వహించనున్నారు. 1989 బ్యాచ్‌కు చెందిన మధ్యప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి అయిన అనురాగ్ జైన్‌కు దాదాపు నాలుగు దశాబ్దాల పరిపాలనా అనుభవం ఉంది. కేంద్ర, మధ్యప్రదేశ్ ప్రభుత్వాల్లో పలు కీలక పదవులు నిర్వహించిన ఆయన మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశ్రామిక విధానాలు, పెట్టుబడుల ప్రోత్సాహం, పరిపాలనా సంస్కరణల అమలులో విశేష అనుభవాన్ని సంపాదించారు. నీతి ఆయోగ్ సీఈవోగా ఆయన కేంద్ర ప్రభుత్వ విధానాల రూపకల్పన, అమలు, రాష్ట్రాలతో సమన్వయం, దీర్ఘకాలిక అభివృద్ధి వ్యూహాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించనున్నారు. అలాగే ‘వికసిత్ భారత్’ లక్ష్య సాధనకు అవసరమైన విధానాల అమలును ముందుకు తీసుకెళ్లడంతో పాటు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక వృద్ధి వంటి అంశాలపై నీతి ఆయోగ్ చేపడుతున్న కార్యక్రమాలకు నాయకత్వం వహించనున్నారు.

# నీట్‌పై చర్చకు సిద్ధం..

**మొదటిపేజీ తరువాయి**

అత్యంత సీరియస్‌గా తీసుకుంటోందన్నారు. అయితే ప్రతిపక్షాలు విద్యార్థుల సమస్యలను రాజకీయ కోణంలో చూస్తున్నాయని విమర్శించారు. జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, తెలంగాణ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పంజాబ్, కేరళ, కర్ణాటక వంటి ఎన్డీయేతర పాలిత రాష్ట్రాల్లో కూడా పేపర్ లీక్ ఘటనలు జరిగాయని గుర్తుచేశారు. వాటిపై ప్రతిపక్షాలు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో బిజినెస్ అడ్వైజరీ కమిటీ ఎంత సమయం కేటాయించినా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నడ్డా తెలిపారు. పరీక్షల వ్యవస్థను మరింత పారదర్శకంగా, పటిష్ఠంగా మార్చేందుకు ప్రతిపక్షాలు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాల కోసం అన్ని పార్టీలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆసుపత్రిలో పరామర్శించినట్లు నడ్డా వెల్లడించారు. ఆయన దీక్ష విరమించి యువతకు సానుకూల దిశలో నాయకత్వం వహించాలని కోరినట్లు చెప్పారు. వాంగ్‌చుక్ ప్రభుత్వానికి లేఖ రాశారని, దానికి తగిన విధంగా స్పందిస్తామని తెలిపారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌పై స్పందించిన నడ్డా.. అలాంటి అన్ని అంశాలపై పార్లమెంట్‌లోనే చర్చ జరగాలని అభిప్రాయపడ్డారు.

## కాంగ్రెస్, బిజెపి పోటాపోటీ ఆందోళనలు

**మొదటిపేజీ తరువాయి**

గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో ఇరువర్గాలు ముట్టడికి బలయుదేరడంతో పాటు పరస్పర దాడులకు తెగించారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. రాహుల్ గాంధీ అరెస్ట్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు చేస్తున్న నిరసనలతో నాంపల్లి బీజేపీ కార్యాలయం దగ్గర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీ ఆఫీస్ ముట్టడికి కాంగ్రెస్ నేతలు యత్నించారు. కాంగ్రెస్ నేతలు రాకుండా బీజేపీ నేతలు కర్రలతో అడ్డుకున్నారు. మరోపక్క.. రాజ్ భవన్ ముట్టడికి యత్నించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను పోలీసులు నాంపల్లి పీఎస్‌కు తరలించారు. కార్మిక శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి నాంపల్లి పీఎస్‌కు చేరుకున్నారు. ఖైరతాబాద్‌లో కూడా కాంగ్రెస్ ఆందోళనకు దిగింది. నెక్లెస్ రోడ్డులోని ఐమాక్స్ సమీపంలో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం దగ్గరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుకున్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లోక్ భవన్ ముట్టడికి యత్నించిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఘటనా స్థలంలో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్దకు చేరుకున్న బీజేపీ నాయకులను అక్కడే అడ్డుకున్నారు. అలాగే లోక్‌భవన్ వైపు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఖైరతాబాద్ సర్కిల్ వద్ద నిలువరించారు. ఈ క్రమంలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ రాష్ట్ర కార్యాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా కర్రలతో దాడులు జరిగాయని, కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసు వాహనాలపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేసినట్లు సమాచారం. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించారు. ముందస్తు చర్యల్లో భాగంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. తొలుత కాంగ్రెస్ నేతలు హైదరాబాద్ నెక్లెస్‌రోడ్ నుంచి లోక్‌భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అజారుద్దీన్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ర్యాలీ లోక్‌భవన్‌కు చేరుకున్న వెంటనే మంత్రులు, కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో కరీంనగర్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కేంద్రమంత్రి బండి సంజయ్ ఇంటిని ముట్టడించేందుకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లగా... వారిని బీజేపీ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా అడ్డుకున్నారు. చేతుల్లో కర్రలతో బండి సంజయ్ ఇంటికి బీజేపీ నేతలు కాపలాగా నిలవడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. బీజేపీ నేతలపై కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడులకు తెగబడ్డారు. ఇరుపార్టీల కార్యకర్తలు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో కరీంనగర్ వీధులు రణరంగాన్ని తలపించాయి. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఉద్రిక్తతలను అదుపు చేసేందుకు లాఠీలకు పనిచెప్పారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను చెదరగొట్టి, పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా... కాంగ్రెస్ దాడికి నిరసనగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు బీజేపీ శ్రేణులు యత్నించాయి. అయితే వారిని కాంగ్రెస్ నేతలు అడ్డుకోవడంతో మరోసారి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. రెండు ప్రధాన పార్టీల సవాల్-ప్రతిసవాల్‌తో కరీంనగర్‌లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు.

## సిసిఐ పునరుద్ధరణపై మీ వైఖరి ఏంటి

**మొదటిపేజీ తరువాయి**

సీసీఐ సాధన సమితి బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర భారీ పరిశ్రమలు / ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసిందని తెలిసిందే. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఆదిలాబాద్ నుంచి మాజీ మంత్రి జోగురామన్న, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతోపాటు సీసీఐ సాధాన సమితి సభ్యులను అందరినీ తీసుకొని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామిని కలిశాం. 1980వ దశకంలో ఏర్పాటు చేయబడ్డ సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఎ÷-లాంట్ ఒకదశలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించిందని అన్నారు. రాబోయే 100 సంవత్సరాల వరకు మీకు మైన్ స్టోన్ రిజర్వ్‌లు కూడా మీకు ఉన్నాయి. 4 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో ఉన్న ఈ ఎ÷-లాంట్‌ను నడిపేందుకు అవకాశాలు సంపూర్ణంగా ఉన్నాయన్నారు. గతంలో 2019లో కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా మాటిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఈ ప్లాంట్‌ను తప్పకుండా తెరిపిస్తామని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చెప్పారు. ప్లాంట్‌ను తెరిపిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం కూడా మాటిచ్చారు. కానీ ఈ రోజు ఆదిలాబాద్ సీసీఐని తుక్కు కింద అమ్మేస్తున్నరని వారికి వివరంగా చెప్పడం జరిగిందన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 23 జులై 2026

# కార్మికుల హక్కుల సాధనకు ఐక్య పోరాటాలే మార్గం

## ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్

**హిమాయత్ నగర్,(ప్రజా వినికిడి):**
కార్మికుల హక్కుల సాధనకు ఐక్య పోరాటాలే మార్గమని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్ అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ శాఖల్లో శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్ విధానాన్ని ప్రోత్సహించడం ఆందోళనకరమని,కాంట్రాక్ట్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా మార్చాలనే డిమాండ్ ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఎఐటియుసి హైదరాబాద్ జిల్లా 18వ మహాసభలు బుధవారం ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయం(సత్యనారాయణరెడ్డి భవన్)లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నారాయణగూడ చౌరస్తా నుంచి ఎఐటియుసి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం కార్యాలయం ముందు ఎఐటియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్, ఎం.నరసింహా, కమతం యాదగిరి, ఏం.ఎస్.మూర్తి బొడ్డుపల్లి కిషన్ పి.వెంకటయ్య, హసీనా బేగం, లక్ష్మి,మల్లేశ్వర రావు,కొంరెల్లి బాబు,రమేష్ , సిహెచ్.శ్రీనివాస్ సబ్బు రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎండి.యూసుఫ్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు కార్మికులకు కనీస వేతనాలను




రూ.20 వేలకు పెంచాల్సిన అవసరం ఉన్నప్పటికీ రూ.16 వేలకే పరిమితం చేశారని ఆరోపించారు. కనీస వేతనాల కమిటీలో సభ్యులుగా వివిధ కేటగిరీల కార్మికులకు రూ.20 వేల నుంచి రూ.28 వేల వరకు వేతనాలు నిర్ణయించాలని సిఫార్సులు చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. మున్సిపల్, భవన నిర్మాణ, రేస్ పాటు అన్ని శాఖల కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని,వాటి పరిష్కారానికి ఉద్యమాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్ మహాసభల్లో భవిష్యత్ పోరాట కార్యాచరణను నిర్ణయిస్తామని తెలిపారు. ఎఐటియుసి నగర కమిటీ పిలుపునిచ్చే అన్ని పోరాట కార్యక్రమాల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎం.నరసింహా మాట్లాడుతూ కార్మికుల హక్కులను పరిరక్షించుకోవాలంటే దేశవ్యాప్తంగా కార్మిక వర్గమంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ వల్ల భవిష్యత్తులో కార్మిక సంక్షేమ బోర్డులు,కార్మిక చట్టాలు బలహీనపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల ఉద్యమాల నేపథ్యంలో కేంద్రం గతంలో కొన్ని చట్టాలను వెనక్కి తీసుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ,ప్రస్తుతం కూడా పలు వర్గాలు తమ హక్కుల కోసం ఆందోళనలు చేస్తున్నాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విధానాలు కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని, ఎనిమిది గంటల పనివిధానాన్ని 12 గంటలకు పెంచే ప్రయత్నాలు కార్మికులపై తీవ్ర ప్రభావం చూపుతాయని విమర్శించారు. దేశంలో తొలి కార్మిక సంఘమైన ఎఐటియుసి ఆధ్వర్యంలో కార్మిక వర్గమంతా ఐక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

# శిర్షిక ఐపీఎస్ కల్మేశ్వర్ షింగేనవర్ చేతుల మీదుగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్లు పతకాల పంపిణీ

**అంబర్ పేట్, (ప్రజావినికిడి):**
గత ఏప్రిల్ 26వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో 1212 మంది విద్యార్థులు 20 నిమిషాల పాటు ఎడతెగకుండా బేసిక్ కరాటే ప్రదర్శించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించారు.
ఈ రికార్డు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాల పంపిణీ కార్యక్రమం శివరాంపల్లిలోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నేవీన్ నాయక్ కరాటే అకాడమీకి చెందిననిగ్న సింహారెడ్డి, యశ్విత,చందన దినేశ్వర్అనే నలుగురు విద్యార్థులు రికార్డులో భాగమై సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్మేశ్వర్ షింగేనవర్, ఐపీఎస్, డిప్యూటీ డైరెక్టర్, టిఎసి లచిరాం నాయక్, నేవీన్ నాయక్ హాజరై ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ,కృషిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పిల్లల్లోని దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, కామాక్షిపురం ప్లే గ్రౌండ్ రామంతపూర్ లో



ఉచితంగా కరాటే శిక్షణ అందిస్తున్నందుకు కోచ్ శీర్షిక ఐపీఎస్ కల్మేశ్వర్ షింగేనవర్ చేతుల మీదుగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్లు పతకాల పంపిణీ చేశారు. ఈ రికార్డు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు పతకాల పంపిణీ కార్యక్రమం శివరాంపల్లిలోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నవీన్ నాయక్ కరాటే అకాడమీ కి చెందిన నిగ్న సింహారెడ్డి, యశ్విత,చందన దినేశ్వర్ అనే నలుగురు విద్యార్థులు రికార్డులో భాగమై సర్టిఫికెట్లు అందుకున్నారు.
ముఖ్య అతిథులుగా కల్మేశ్వర్ షింగేనవర్, ఐపీఎస్, డిప్యూటీ డైరెక్టర్, టిఎసి గౌరవ అతిథి లచిరాం నాయక్, (తిరుపతి)ప్రధాన కోచ్:నవీన్ నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ,కృషిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పిల్లల్లోని దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, కామాక్షిపురం ప్లే గ్రౌండ్ రామంతపూర్ లో ఉచితంగా కరాటే శిక్షణ అందిస్తున్నందుకు కోచ్ నవీన్ నాయక్ ని ప్రత్యేకంగా అభినందించారు.

# శంషాబాద్ ఎన్.హెచ్ -44 రహదారి పై ఘోర ప్రమాదం..

### ఒకరు మృతి ఇంకొకరికి తీవ్ర గాయాలు





**శంషాబాద్, (ప్రజావినికిడి): జులై 23,** మండల పరిధిలోని ఘన్సిమీయగూడ లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళుతున్న కారు ముందు వెళ్తున్న లారీ ఢీకొని ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, ఇంకొకరికి తీవ్ర గాయాలు జరిగిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, శంషాబాద్ కేంద్రంలోని ఆర్.బి నగర్ కాలనీకి చెందిన అజయ్ కుమార్ వయస్సు 31 తన స్నేహితుడు ప్రసన్నకుమార్ (ఏపీ 29 బిపి 0081) కారులో కొత్తూరు మండల పరిధిలోని గూడూరు గ్రామానికి పుట్టినరోజు వేడుకకు వెళ్లారు. అదే కారులో బుధవారం ఉదయం ఐదు గంటల సమయంలో శంషాబాద్ కి వెళ్లే మార్గమధ్యలో ఘన్సిమీయగూడ ఏంటి పార్క్ వద్దకి రాగానే ప్రసన్నకుమార్ కారును అతివేగంగా నడుపుకుంటూ స్పీడ్ కంట్రోల్ అవ్వక తన ముందు వెళ్తున్న (టిఎన్30బికే 7830)లారీని వెనక నుండి బలంగా ఢీకొట్టడంతో కారు డ్రైవర్ పక్కన సీట్ లో కూర్చున్న అజయ్ కుమార్ కు తలకు తీవ్ర గాయాలయి అక్కడికిఅక్కడే ప్రాణాలు కోల్పోయాడు డ్రైవింగ్ చేస్తున్నటువంటి ప్రసన్న కుమార్ కి తలకు మరియు ఇతర శరీర భాగాలకు బలమైన రక్త గాయాలు కాగా తొండపల్లిలోని లీమ్స్ హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నారు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శంషాబాద్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి కారణాలపై విచారణ జరుపుకున్నట్లు తెలిపారు.


# శంషాబాద్ లో మసీదు నిర్మాణం వివాదం..

### జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కి ఫిర్యాదు చేసిన కాలనీవాసులు

**శంషాబాద్, (ప్రజావినికిడి): జులై 22,** శంషాబాద్ పట్టణం లోని ప్రకాష్ నగర్ కాలనీ మధ్యలో మహమ్మద్ షరీఫ్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా మసీదును నిర్మించడం తగదని బుధవారం కాలనీవాసులు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు నర్ర పాండు, నర్రగిరి మాట్లాడుతూ, ప్రకాష్ నగర్ కాలనీలో ఎక్కువ మంది హిందువులు నివాసం ఉంటున్నారు. అలాంటి కాలనీ దగ్గరలో మసీదును నిర్మించడం వల్ల రెండు మతాల మధ్య గొడవలు జరిగే అవకాశాలు ఉన్నందువల్ల తక్షణమే మసీదు నిర్మాణాన్ని ఆపేయాలని వారు అధికారులను కోరారు. ఇప్పటికే అనేక సందర్భాలలో ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోకపోవడం వల్ల జులై 22 బుధవారం



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ని కలిసి సమస్యను వివరించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్ర శ్రీను,నర్ర రామారావు, మక్కల చంద్రశేఖర్, మక్కల ప్రేమ్ కుమార్,మక్కల రాజు,మక్కల జలంధర్ తదిరదులు పాల్గొన్నారు.



# జూలై 24న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

### కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంధ్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**శంషాబాద్, (ప్రజావినికిడి): జులై 22,**
దేశవ్యాప్తంగా కలకలం రేపిన నీట్ పరీక్షల పేపర్ లీకేజీలను, ఢిల్లీలో నిరసలకు దిగిన విద్యార్థులపై లాఠాచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ.. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ 24న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలను బంద్ ను విజయవంతం చేయాలని



ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచమల్ల వర్ధన్ అన్నారు. శంషాబాద్ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, ఎన్.ఎస్.యు.ఐ ల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు కె వై ప్రణయ్, రచమాల్ల వర్ధన్ మాట్లాడుతూ, జూలై 24న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, యువత, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ,ఆ ఘటనలపై నిష్పాక్షికంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దేశవ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో వరుసగా జరుగుతున్న అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యా వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన ఎన్‌టీఏ ను రద్దు చేసి, పారదర్శకమైన పరీక్షల వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.అదేవిధంగా విద్యార్థుల ప్రయోజనాలకు విరుద్ధమైన వీబీఎస్ఏ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు జూలై 24న జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థులు, యువజనులు, ప్రజాస్వామ్యవాదులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ప్రసాద్,తరుణ్, రుద్రాక్ష,శివ రాథోడ్,సమీర్, ఆన్సర్,సుశాంత్, దిక్షీత్,అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా శంషాబాద్ జాతీయ రహదారిపై రాస్తారోకో

### కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి..

### రాజేంద్రనగర్ నియోజకవర్గంయూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బబ్లు ముదిరాజ్

**శంషాబాద్, (ప్రజావినికిడి): జూలై 22,**
కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బబ్లు ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ పిలుపు మేరకు శంషాబాద్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గల జాతీయ రహదారి 44 పై బుధవారం భారీ రాస్తారోకో,ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బబ్లు ముదిరాజ్



మాట్లాడుతూ, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీ తో పాటు ప్రతిపక్ష నాయకులను పోలీసులు అకారణంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు.ప్రజల తరపున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై పోలీసులు చర్యలకు దిగడం సరికాదని అన్నారు.నీట్ పేపర్ లీక్ అయి దేశవ్యాప్తంగా విద్యార్థులను తీవ్ర ఆందోళనకు గురిచేసిన పరీక్షల నిర్వహణలో లోపాలు, పారదర్శకతపై కేంద్ర ప్రభుత్వం వెంటనే సమాధానం



చెప్పి,నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాజిరుద్దీన్, పల్సన్, సంజీవరెడ్డి, అభిషేక్, మణికంఠ,శ్రీధర్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఉద్యమకారుడు జాంగారి రవి జన్మదిన వేడుకలు

### జాంగారి రవికి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వం

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జాంగారి రవి జన్మదిన వేడుకలు

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జాంగారి రవి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పి. రఘునాయక్, వెల్జర్ల గ్రామ సర్పంచ్ ఆర్. బాబు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని జాంగారి రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వం,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



బాబర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పి. రఘునాయక్ తదితరులు జాంగారి రవికి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమంలో జాంగారి రవి చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పెంటయ్య, కొప్పునూర్ ప్రవీణ్, రాజు నాయక్,కాంగ్రెస్ నేతలు బాధేపల్లి సిద్ధార్థ,సింగపాగ అనిల్ కుమార్, లింగారెడ్డిగూడ అశోక్,జాంగారి



జంగయ్య, కావాలి జగన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, నడికూడ యాదగిరి యాదవ్,జేఏసీ నేతలు జనార్దన్, నక్క బాలరాజ్ యాదవ్, పరంజ్యోతి, టీఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య, అన్నారం నర్సింహులు, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి పోయేకాలం దాపురించింది..

**కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ కన్వీనర్ పి.రఘు నాయక్..**

**ప్రశ్నించిన వారిని చితకబాదుతారా..?**

**మహిళలపై పోలీసులు చేయి చేసుకుంటారా..**

**ప్రభుత్వాన్ని కూల్చమని అనడం లేదు అవినీతికి పాల్పడ్డ మంత్రి రాజీనామా చేయమంటున్నాం..**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని కులదొయమని ఎవరు చెప్పట్లేదు అవినీతికి పాల్పడ్డ మంత్రిని రాజీనామా చేయమని ప్రశ్నిస్తున్నాం.. ప్రశ్నించడం పాపము ప్రశ్నిస్తే చితకబాదు తార మహిళలని చూడకుండా పోలీసులు ప్రవర్తించిన తీరు భారత దేశంలో కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ కన్వీనర్ పి.రఘునాయక్ ప్రశ్నించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ హయాంలో 2021 నుండి నేటి వరకు 89 సార్లు పేపర్ లీకేజీల వ్యవహారం వెలుగు చూసిందని వివిధ పరీక్షలకు సంబంధించి విద్య శాఖ వివరించిన తీరు సిగ్గుచేటని రఘునాయక్ తెలిపారు. అదేవిధంగా 93 మంది గతంలో విద్యార్థులు దీని కారణంగా ఆత్మహత్యలకు పాల్పడ్డారని, 2025-26 సంవత్సరం నాటికి నీట్ పేపర్ లీక్ వల్ల 26 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. 48 పర్యాయాలు రిటర్న్ పరీక్షలు జరిగాయి అంటే కేంద్ర ప్రభుత్వం ఎంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తుందో వేరేగా చెప్పనక్కర్లేదు అని అన్నారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర రాజీనామా చేయాలన్న ఒకే ఒక్క డిమాండ్తో ఈరోజు భారత విద్యార్థులు యువతీ యువకులు ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తుంటే పోలీసులను పెట్టి దౌర్జన్యం చేయడం పోలీసుల ముసుగులో బిజెపి ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ నాయకులు మహిళలపై విద్యార్థులపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశ చరిత్రలోనే ఈ నిరసన ఒక కేంద్రానికి చెంపపెట్టు అని అన్నారు. పార్లమెంటులో ఈ అంశం లేవనెత్తకుండా సభను వాయిదా వేయడం సిగ్గుచేటు అన్నారు. నిరసన శాంతియుతంగా జరుగుతున్న ముక్కు పచ్చలారని విద్యార్థులపై ఇలాంటి చార్జి చేయడం సిగ్గుచేటు అన్నారు. మహిళలపై మగ పోలీసులు ప్రవర్తించిన తీరు గర్హనియమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఇలాంటి హింసకు పాల్పడుతుందని కేంద్ర ప్రభుత్వం పరువు పోకుండా దాడులకు పాల్పడుతుందని అన్నారు. ఈ ఘటనపై అఖిలపక్షాలు రాజకీయ నాయకులు మేధావులు స్పందించాలని పిలుపునిచ్చారు.

# అధికారుల నిర్లక్ష్యం తోనే రోడ్డు ఆక్రమణలు..

**జీతాలు తీసుకుంటు పనిచేయకుండా ఆఫీస్ లలో కూర్చుంటే కుదరదు..**

**చౌరస్తా విస్తరణ కొరకు విగ్రహాలను ముందు పెట్టి కాలయాపన కాదు.ముందు ఆక్రమణలు తొలగించండి..**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
బుధవారం రోజు షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో చౌరస్తా విస్తరణ కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర నేత పినపాక ప్రభాకర్ అధికారుల తీరుపై మండిపడ్డారు. రోడ్లు ఆక్రమిస్తూ నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు ఏంచేస్తున్నారని, ఇది కేవలం అధికారుల నిర్లక్ష్యమే అని, ఇప్పుడు చౌరస్తా విస్తీర్ణం కోసం అక్కడ విగ్రహాలను వేరే చోటికి తరలించడం కోసం సమావేశం పెట్టి కాలయాపన చేస్తే కుదరదని, ముందుగా రోడ్డు ను ఆక్రమించిన నిర్మాణాలను తొలగించాలని ఆతరువాత విగ్రహాల గురించి మాట్లాడడం సరైంది అన్నారు. శాశ్వత నిర్మాణాలను, బుగ్గారెడ్డి భవనం, కోటీశ్వరుల నిర్మాణాలు కాకుండా చిన్న చిన్న వ్యాపారులను, డబ్బాలను తొలగించి చేతులు దులుపుకోకుండాఎంతటి వారైనా అక్రమంగా ఆక్రమించిన నిర్మాణాలు తొలగించి చౌరస్తా విస్తీర్ణం చేయాలని కోరారు.

# బిటి రోడ్డు నిర్మానం చేసి మెరుగైన రవాణ సౌకర్యాలు కల్పించాలి





**వాజేడు,జులై 23,(ప్రజావినికిడి):**కోయవీరపురం మీదుగా రోడ్డు నిర్మాణం జరగాలి అని తుడుందెబ్బ వాజేడు మండల ప్రధాన కార్యదర్శి, చాప.లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఇటివల కురిసిన భారీ వర్షాలకు చీకుపల్లి ఇసుక వాగు దగ్గర డైవర్షన్ రోడ్లు కొట్టుకొని పోవడంతో, ప్రయాణికులు చీకుపల్లి మీదుగా కోయవీరాపురం నుండి చెరుకూరు వైపు చేరుకుంటున్నారు.రోడ్డు మొత్తం బురద మయంగా ఉండటం వల్ల తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. బీటి రోడ్డు నిర్మాణం చేపట్టినట్లైతే మేరుగైన రవాణ అందుబాటు లోకి వస్తుంది అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు వర్షకాలంలో గోదావరి ముంపు సమయంలో ప్రయాణికులకు అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు ఈ రోడ్డు ఎంతగా ఉపయోగపడుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టించుకోరు ఈ రోడ్డు ఎంత ఉపయోగమో.. మొన్న జరిగిన బాలింత మహిళను ఈ దారి నుంచే తీసుకొని ఏటూరునాగారం వెళ్ళారు అందుకే ఈ రోడ్డు చీకుపల్లి నుండి చెరుకూరు వరకు నిర్మాణం కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు అన్ని పార్టీ నాయకులు చొరవ తీసుకోవాలని వారు అన్నారు.

# మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల సమావేశం



**వాజేడు,జులై 23, (ప్రజావినికిడి):**వాజేడు మండల కేంద్రంలోని కొమరంభీం విగ్రహం వద్ద బుధవారం మండలంలోని అన్ని ఆదివాసీ సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశ ముఖ్య ఉద్దేశం ఆగస్టు 9న జరగబోయే ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరుపుట గురించి అభిప్రాయ సేకరణ ఆదివాసి చట్టాల అమలుపైన చర్చించి భవిష్యత్తులో అన్ని సంఘాలు ఏకమై ఆదివాసి గ్రామాలలో ప్రజలకి చట్టాల పైన అవగాహన కల్పించడమే కాకుండా ప్రతి గ్రామ పంచాయతీలు, గ్రామాలల్లో ఆదివాసీ దినోత్సవం జరుపుకోవాలని, గ్రామ సర్పంచులు గ్రామ పెద్దలు మోబైజర్స్ గ్రామ యువకులు ఆదివాసి మహిళలు తదితరులు పాల్గొనీ విజయవంతం చేయాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు పాయం జానకి రమణ ఆదివాసి నవనిర్మాణ సేవ జిల్లా అధ్యక్షుడు ఎట్టి విద్యాసాగర్ ములుగు జిల్లా ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోదెబోయిన సురేష్ తుడుందెబ్బ నాయకులు లక్ష్మణ్ గోద్వన విద్యార్థి సంక్షేమ పరిషత్ నాయకులు పద్ధం సుధాకర్ అధ్యక్షులు నాయకులు పీసా మండలం అధ్యక్షులు ఇండ్ల సమ్మయ్య,గ్రామ పెద్దలు యాలం సుబ్బయ్య యువకులు కోరం మనోజ్ కుమార్,తల్లడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ లో తెలంగాణ ఎంపీ లను కలిసిన బోడిగే అంజయ్య గౌడ్, ఉయ్యాల ప్రశాంత్ గౌడ్



**చిట్యాల,జులై, 22,(ప్రజా వినికిడి):**చిట్యాల మండలం గుండ్రంపల్లి ఉద్యమ నాయకుడు బోడిగే అంజయ్య గౌడ్,ఎలికట్టే గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ ఢిల్లీ లో పార్లమెంట్ భవన్ సందర్శన అనంతరం రాజ్యసభ ఎంపీ లు వద్దిరాజు రవిచంద్ర, ఆర్ కృష్ణయ్య ని వారి అధికారిక నివాసం లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పార్లమెంట్ సందర్శించడం ఎంపీ లను కలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

# షెడ్యూల్ ప్రాంతంలో భూమిపై హక్కు ఆదివాసీలకే ఉంది

**కాదంటానికి ఎవరికి హక్కు లేదు**

**3 జీవోను పునరుద్ధరణ చెయ్యాలి**

**5వ షెడ్యూల్లో సెక్షన్ 5(2) ప్రకారం ప్రభుత్వం స్పందించి చట్టం చేయాలని డిమాండ్.**

**ఆదివాసుల చట్టాల జోలికొస్తే గిరిజనేతరుడా ఖబర్దార్**



**వాజేడు,జులై 23,(ప్రజావినికిడి):**
వెంకటాపురం మండల కేంద్రం రహదారి విశ్రాంతి భవనంలో ఆదివాసి "లా" అసోసియేషన్ ఆధ్వర్యంలో 1/70 చట్టం 3 జీవోను చట్టం చెయ్యాలని అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆదివాసి లా అసోసియేషన్ మెంబరు సున్నం రమేష్,చింత సమ్మయ్య, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జాతీయ ఉపాధ్యక్షులు యాసం రాజు, రాష్ట్ర కార్యదర్శి మడకం చిట్టిబాబు గొండ్వాన సంక్షేమ పరిషత్ ప్రధాన కార్యదర్శి పూనం సాయి దొర,జిల్లా అధ్యక్షులు పూణెం ప్రతాప్ దొర,తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు చింత సోమరాజు, సిద్దబోయిన సర్వేశ్వరరావు, కుచ్చింటి చిరంజీవి. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో భారత రాజ్యాంగం సాక్షిగా ఐదవ షెడ్యూల్ భూభాగంలో పార్లమెంటు చేసిన ప్రభుత్వాలు ఈ పాలక ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని,ఆదివాసి జాతి మనుగడను అస్తిత్వాని లేకుండా చేసే ప్రయత్నంలో భాగంగా ఈ ప్రభుత్వాలు కుట్రలకు, కుతంత్రాలకు పాల్పడుతున్నాయని వారన్నారు. ఆదివాసి జాతి అస్తిత్వం కొరకు జాతి సంస్కృతి సాంప్రదాయాలపై మానవతావాదులు,బుద్ధి జీవులు, ప్రజాస్వామిక వాదులు, ప్రొఫెసర్లు పోరాట పట్టిమను చూపించి ఆదివాసి జాతి పక్షాన నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు. ఈలాంటి వ్యక్తులకు ఆదివాసి జాతి కృతజ్ఞులై ఉంటారు అని అన్నారు. ఆదివాసి భూములు అన్యాక్రాంతం కాకుండా ఎల్ టి ఆర్ చట్టం బ్రిటిష్ ప్రభుత్వం చేశారని దానికి సవరణగా గిరిజన భూములు భూ బదలాయింపు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం మరొక్క చట్టాన్ని 1/70 చట్టంను చేసిన ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతంలో 70% భూమి గిరిజనేతరుల చేతిలో ఉందంటే చట్టాలను పక్క ప్లాన్ తో పక్కదారి పట్టిస్తున్నారు ప్రభుత్వాలను కూలదైయాలని, ఆదివాసి చట్టాలను నిర్వీర్యం, నిర్లక్ష్యం చేస్తూన్న ఈ ప్రభుత్వాలకి ఆదివాసి జాతి పక్షాన బుద్ధి చెప్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్రీ జీవోను పునరుద్ధరణ చేయాలని, ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతంలో సెక్షన్ 5 క్లాస్ 2 ప్రకారం త్రీ జీవోను చట్టం చేయవచ్చని ప్రభుత్వం స్పందించి ప్రకృతితో సహజ సిద్ధంగా జీవించే ఆదివాసి జాతి జీవితాలలో వెలుగుల నింపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆదివాసి లా అసోసియేషన్ ఆధ్వర్యంలో జూలై 26న వెంకటాపురం కేంద్రంగా అన్ని ఆదివాసి సంఘాల సమక్షంలో వన్ ఆఫ్ సెవెంటీ చట్టంపై త్రీ జీవో అంశంపై సమావేశ నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళా శక్తి నాయకులు, నయుమా, శంకరమ్మ, తుడుందెబ్బ మండల అధ్యక్షులు కణితి వెంకటకృష్ణ, కార్యదర్శి సున్నం చంటి, దానవాయిపేట గ్రామస్తులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు నిర్బంధాలతో బీజేపీ గొంతు నొక్కాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో పాటు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అరెస్ట్.**

**నిరసన వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేయలేదు.?**





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
దేశ రాజధాని ఢిల్లీలోనీ ప్రధాని నివాసం వద్ద అరాచక మూకల్లా ప్రవర్తించిన కాంగ్రెస్ పార్టీ,అదే అంశంపై తెలంగాణలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుఎన్. రామచందర్ రావుని,ఇతర బీజేపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమని బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాల సహ ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు,కళ్యాణ్ నాయక్,యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు గణేష్,బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు దీపక్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజు భూపాల్ గౌడ్తో పాటు దాదాపు వందమందికి పైగా బీజేపీ నాయకులు,
కార్యకర్తలను అరెస్టు చేసి గోషామహల్ పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగిందన్నారు. అదేవిధంగా అనేక మంది బీజేపీ నాయకులను వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించి గంటల తరబడి నిర్బంధంలో ఉంచడం కక్షపూరిత చర్యకు నిదర్శనమన్నారుబీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుని కూడా గంటల తరబడి పోలీస్ స్టేషన్లోనే నిర్బంధంలో ఉంచారని, ఈ సమయంలో ఆయన సామాన్య కార్యకర్తలతో కలిసి పోలీస్ స్టేషన్లోనే భోజనం చేయడం ఆయన నాయకత్వ స్ఫూర్తికి నిదర్శనమని శ్రీవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు బీజేపీ కార్యాలయానికి వచ్చి నిరసన వ్యక్తం చేసినప్పుడు వారిని వెంటనే విడుదల చేసి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని మాత్రం గంటల తరబడి నిర్బంధంలో ఉంచడం పూర్తిగా కక్షపూరిత చర్య అని ఆయన మండిపడ్డారు. దేశ అత్యున్నత నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం వద్ద నిన్న రాహుల్ గాంధీ ప్రవర్తించిన తీరు దేశ ప్రజలందరూ చూశారని, ఒక ప్రధాన ప్రతిపక్ష నాయకుడు వ్యవహరించాల్సినబాధ్యతాయుతమైన తీరు కాకుండా అప్రజాస్వామికంగా ప్రవర్తించడం కాంగ్రెస్పార్టీదిగజారుడుతనానికి నిదర్శనమన్నారు
ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేయడం ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అయితే ఆ హక్కు పేరుతో అరాచకాలకు పాల్పడడం, ప్రజాస్వామ్య వ్యవస్థలను అవమానించడం కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ విధానంగా మారిందని విమర్శించారు.
అదే విధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి స్వయంగా ధర్నాలు చేయడం సిగ్గుచేటైన అంశమన్నారు. ఒకవైపు బీజేపీ నాయకులను అరెస్టు చేస్తూ, మరోవైపు ముఖ్యమంత్రి కొడంగల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టడం కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు శాంతియుతంగా నిరసన తెలిపిన బీజేపీ నాయకులను అరెస్టు చేసిన ప్రభుత్వం,తన మంది మార్బలంతో కొడంగల్లో నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేయలేదని ఆయన ప్రశ్నించారు. చట్టం అందరికీ సమానమైతే ఈ వివక్ష ఎందుకని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలను పూర్తిగా కోల్పోయి వ్యవహరిస్తోందని,కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక,అరాచక విధానాలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి హెచ్చరించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## ఢిల్లీలో విద్యార్థులపై పోలీసు చర్యను ఖండిస్తూ

# షాద్‌నగర్‌లో నిరసన ర్యాలీ..

**నీట్,సీబీఎస్ఈ పరీక్షల అవకతవకలపై ఆందోళన.. -కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్..**






**షాద్ నగర్,(ప్రజావినికిడి):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యను ఖండిస్తూ అమరవీరుల స్థూపం నుంచి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.

నీట్,సీబీఎస్ఈ పరీక్షల నిర్వహణలో జరిగినట్లు ఆరోపణలు వచ్చిన అవకతవకలు,పేపర్ లీకేజీలపై బాధ్యత వహించాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆందోళనలకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు,యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆందోళనకారులు పేర్కొన్నారు.

ఈ ఘటనల్లో గాయపడిన విద్యార్థులు, నిరసనకారులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వారు కోరారు.ప్రజాస్వామ్య దేశంలో తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన తెలియజేయడం,ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతి పౌరుడి హక్కు అని పేర్కొన్నారు.విద్యార్థుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన ప్రభుత్వం, పోలీసు బలప్రయోగంతో వారి గొంతును అణిచివేయాలని ప్రయత్నించడం బాధాకరమని విమర్శించారు.యువత భవిష్యత్తును నిర్ణయించే పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని కోరడం నేరం కాదని అన్నారు. ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులపై స్వతంత్ర,నిష్పాక్షిక విచారణ జరిపి,అనవసరంగా లేదా మితిమీరిన బలప్రయోగానికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదుపులోకి తీసుకున్న విద్యార్థులు,

నిరసనకారుల హక్కులకు భంగం కలగకుండా చూడాలని,వారిపై చట్టవిరుద్ధమైన చర్యలు తీసుకోరాదని కోరారు. విద్యార్థుల ప్రశ్నలకు లాఠీచార్జ్ సమాధానం కాదని,ప్రభుత్వం మౌనం వీడి వారి సందేహాలకు సమాధానం చెప్పాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం విద్యార్థి ప్రతినిధులతో తక్షణమే చర్చలు జరిపి,వారి న్యాయమైన డిమాండ్లపై సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరుతూ,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి.వెంకటయ్య ఎం.నరసింహులు, ఎం.తిరుమలయ్య, కె.రవీంద్రనాథ్, వి.శ్రీకాంత్, పవన్మోహన్, టీ.కరుణాకర్, జి.శివారెడ్డి, కే.వెంకటయ్య, బి.సత్యం,జె.లక్ష్మీదేవమ్మ, వలిగేకృష్ణ, చంద్రశేఖర్,ఎల్.రాములు శ్రీను నాయక్,నక్క బాలరాజ్, అర్జునప్ప, ఏం.జనార్ధన్,ఉపాధ్యాయులు మంజుల, కవిత, సిఐటియు రాజు,శీను నాయక్, పరంజ్యోతి, గొర్ల రామ,బీశ్వ కృష్ణయ్య,శేఖర్ గౌడ్,ఎస్ఎఫ్ఐ శివ,వందల మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# షాద్‌నగర్ చౌరస్తా విస్తరణకు కదలిక

**100 అడుగుల మేర రహదారుల విస్తరణకు ప్రతిపాదనలు**

**ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి..**

**అభివృద్ధికి అందరూ సహకరించాలి..**

**షాద్‌నగర్ ఆర్డీవో ఎన్.ఆర్. సరిత తదితర అధికారుల ప్రజాప్రతినిధుల హాజరు..**







**షాద్ నగర్,(ప్రజావినికిడి):**

షాద్‌నగర్ పట్టణంలోని ప్రధాన చౌరస్తా (ముఖ్య కూడలి)విస్తరణకు ఎట్టకేలకు కదలిక మొదలైంది. చౌరస్తా విస్తరణకు సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు,రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న చౌరస్తా విస్తరణ అంశంపై సమావేశంలో విస్తృతంగా చర్చించి,వివిధ వర్గాల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు.ఈ సమావేశానికి ఆర్డీవో ఎన్.ఆర్.సరిత, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,వైస్ చైర్మన్ అందే మోహన్,మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్,బీఆర్ఎస్,ఎమ్మార్పీఎస్ నాయకులు,ప్రజా సంఘాల ప్రతినిధులు,

సీనియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆర్డీవో ఎన్.ఆర్. సరిత మాట్లాడుతూ,

షాద్‌నగర్ ప్రధాన చౌరస్తా విస్తరణ కోసం ఎన్నో సంవత్సరాలుగా ప్రజల నుంచి డిమాండ్ వస్తోందన్నారు. చౌరస్తా పరిధిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్,మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు ఉండటంతో ఫ్రీ లెఫ్ట్ మార్గంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.చౌరస్తా విస్తరణకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు వెల్లడించారు.

విగ్రహాలను గౌరవప్రదంగా మరోచోటికి తరలించి,రహదారి విస్తరణ అనంతరం ప్రజల డిమాండ్ మేరకు తగిన ఏర్పాట్లు చేస్తామని ఆమె చెప్పారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అంటే తనకు ఎంతో గౌరవమని,ఆయన రూపొందించిన రిజర్వేషన్ వ్యవస్థ కారణంగానే తాను ఆర్డీవోగా ఉన్నానని తెలిపారు.పట్టణ అభివృద్ధి కోసం ప్రజలు,ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీలు విశాల దృక్పథంతో ఆలోచించి సహకరించాలని కోరారు.చౌరస్తాను 100 అడుగుల మేర విస్తరించి, నలువైపులా వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు.

చౌరస్తా పరిధిలోని ఆక్రమణలను తొలగించి, రహదారులను విస్తరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పలువురు నాయకులు,ప్రజా సంఘాల ప్రతినిధులు సూచించారు.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీఖాన్,సీనియర్ కాంగ్రెస్ నేత రఘునాయక్, కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ తదితరులు మాట్లాడుతూ, మహనీయుల విగ్రహాల పట్ల అందరికీ గౌరవం ఉందని,అయితే ప్రజల రాకపోకలకు,పట్టణ అభివృద్ధికి విగ్రహాలు అడ్డంకిగా మారకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని చౌరస్తా విస్తరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

ఎమ్మార్పీఎస్ నాయకుడు పెంటనోళ్ల నరసింహ మాదిగ మాట్లాడుతూ, చౌరస్తా అభివృద్ధికి ఎమ్మార్పీఎస్ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.రహదారి విస్తరణ అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని సెంట్రల్ చౌరస్తాలోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.సీనియర్ జర్నలిస్ట్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, పరిగి రోడ్డు విస్తరణ కోసం రూ.5.70 కోట్ల నిధులు కేటాయించిన నేపథ్యంలో ఆక్రమణలను తొలగించి పనులను త్వరితగతిన ప్రారంభించాలని కోరారు.గతంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. రహదారి విస్తరణలో భాగంగా భవన యజమానులు ఎవరైనా నష్టపోతే వారికి నష్టపరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్అండ్‌బీ,

విద్యుత్ శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి రహదారి విస్తరణ పనుల్లో జాప్యం లేకుండా చూడాలని సూచించారు.

చౌరస్తా రోడ్డు విస్తరణ ఉద్యమకారుడు ఆర్యన్ రాము మాట్లాడుతూ, చౌరస్తా విస్తరణ జరగకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యలతో పాటు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకొని ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి విస్తరణ పనులను చేపట్టాలని కోరారు.బీసీ మహిళా నాయకురాలు జయశ్రీ కూడా రహదారి విస్తరణ పనులను త్వరితగతిన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిషోర్ మాట్లాడుతూ,

రహదారి విస్తరణ అనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి,ప్రధాన చౌరస్తాకు 'డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్' గా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు.షాద్‌నగర్ పట్టణ అభివృద్ధి,ప్రజల రాకపోకల సౌకర్యం,ట్రాఫిక్ సమస్యల పరిష్కారాన్ని దృష్టిలో ఉంచుకుని చౌరస్తా విస్తరణ పనులను త్వరితగతిన చేపట్టాలని సమావేశంలో పాల్గొన్న నాయకులు,ప్రజా సంఘాల ప్రతినిధులు,

ప్రజలు కోరారు. ఇందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు,అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా పోచంపల్లి రాజేందర్ రెడ్డి (పి.ఎం.ఆర్ రాజు) జన్మదిన వేడుకలు






**నాగోల్,జులై,22 (ప్రజావినికిడి):**

నాగోల్ డివిజన్ యువ నాయకులు పోచంపల్లి రాజేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వారి క్యాంపు కార్యాలయంలో కలిసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, పి.ఎం.ఆర్ రాజు ప్రజలకు మరింత చేరువై సమాజసేవలో ముందుండాలని యువతకు ఆదర్శంగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు విజయాలు కలగాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. అనంతరం పి.ఎం.ఆర్ రాజు కేకు కట్ చేసి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి తినిపించగా ఎమ్మెల్యే కూడా కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు అనంతుల రాజిరెడ్డి, తూర్పాటి చిరంజీవి,చెరుకు ప్రశాంత్ గౌడ్, రంగేశ్వరి నాయుడు, సతీష్ యాదవ్, సీతారాములు, చంద్రశేఖర్ ఆజాద్,గుత్త భాస్కర్, యశ్వంత్, బాబా,శశిధర్ రెడ్డి,రేవంత్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు కార్యకర్తలు పాల్గొని పీ.ఎం.ఆర్ రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్

**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**



ఎల్ఓసి చెక్కును అందజేస్తున్న: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

చంపాపేట డివిజన్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీ నందు నివాసం ఉండే సంధ్య కిడ్నీలకు సంబందించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క కుటుంబ సభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుధీర్ రెడ్డి వారి చికిత్సకు అవసరమైన వివరాలను ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా దరఖాస్తు చేయించారు.దానికి గాను రూ.2,80,000 (రెండు లక్షల ఏనబై వేల రూపాయలు) (ఎల్ ఓ సి) మంజూరు కాగా ఆ చెక్కును బాధిత భర్త శ్రీనివాస్ కు అందజేశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు సేవ చేయడం తమకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని తెలిపారు.తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక మంది పేద కుటుంబాలకు సహాయం చేసే అవకాశం లభించిందన్నారుఅనంతరం బాధిత భర్త మాట్లాడుతూ, నా శ్రీమతి సంధ్య ఆరోగ్య సమస్య విషయంలో సుధీర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సహాయం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.చికిత్స కోసం చెక్కు అందించడంలో ఆయన చూపిన మద్దతు జీవితాంతం మరువలేమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భారస నాయకులు రాకేష్ ఠాగూర్,పండాల రాజశేఖర్ గౌడ్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫణిగిరి కాలనీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం లో పాల్గొన్న చైతన్యపురి బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్

**చైతన్యపురి, జులై,22,(ప్రజా వినికిడి):**



స్వస్తి శ్రీ వర్ధమాన వ్యవహారిక చంద్రమాన పరాభవ నామ సంవత్సర ఆషాడ మాసం సందర్భంగా చైతన్యపురి డివిజన్లోని ఫణి గిరి కాలనీలో రేణుక ఎల్లమ్మ కళ్యాణం ఘనంగా జరిగాయి. ఆలయ నిర్మాణ వ్యవస్థాపకులు శ్రీమతి సోమ వెంకటమ్మ సోమ యాదగిరి సోమ యాదగిరి ఆధ్వర్యంలో ఈ కళ్యాణం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్ ఎల్లమ్మ కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా తోట మహేష్ యాదవ్ మాట్లాడుతూ, అమ్మవారి దయవల్ల ప్రతి ఒక్కరూ బాగుండాలని సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తోట మహేష్ యాదవ్ కు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కు చెందిన నాయకులు రాజేష్,ఎలవర్తి, సాయికిరణ్, బాసాని బాలు, తదితరులు పాల్గొన్నారు

## శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో క్యాబ్ డ్రైవర్ల సమ్మె


**సమ్మెతో నిలిచిపోయిన వందలాది క్యాబ్ లు**



**శంషాబాద్, (ప్రజావినికిడి): జులై 22,**శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో బుధవారం ఉదయం నుంచి క్యాబ్ డ్రైవర్లు సమ్మెకు దిగారు. గిట్టుబాటు ధర లేక సరైన ట్రిప్పులు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ వందలాది మంది డ్రైవర్లు నిరసన తెలిపారు.సమ్మె కారణంగా ఎయిర్ పోర్ట్ ప్రాంతంలో వందలాది క్యాబ్‌లు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విమానం ఎక్కాల్సిన వారు విమానం దిగిన వారు క్యాబ్‌ల కోసం గంటల తరబడి వేచి చూస్తున్నారు. కొందరు ఆటోలు, ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఈ సందర్భంగా క్యాబ్ డ్రైవర్లు మాట్లాడుతూ, ఓలా,ఉబర్ సంస్థలు తమకు సరైన చార్జీలు ఇవ్వడం లేదని ట్రిప్పుకు గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని డ్రైవర్‌లు ఆరోపిస్తున్నారు. సరైన ట్రిప్పులు కేటాయించడం లేదని పెట్రోల్,డిజిల్ ధరలు పెరుగుతున్న చార్జీలు పెంచడం లేదని మాపోయారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే 200 మంది డ్రైవర్లతో ఆమరణ దీక్షకు దిగుతామని డ్రైవర్‌లు హెచ్చరించారు. ఓలా,ఉబర్ కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.విషయం తెలుసుకున్న ఎయిర్ పోర్ట్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని డ్రైవర్లతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ఇండిగో ఉద్యోగినిపై క్యాబ్ డ్రైవర్ అత్యాచారం కేసు నమోదు



**శంషాబాద్, (ప్రజావినికిడి): జులై 22,** శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో పనిచేస్తున్న ఇండిగో ఎయిర్‌లైన్స్ ఉద్యోగినిపై క్యాబ్ డ్రైవర్ ప్రశాంత్ కుమార్ అత్యాచారానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. కేసు వివరాలను శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ గౌడ్ వెల్లడించారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఇండిగో ఎయిర్ లైన్స్ సంస్థలో క్యాబిన్ క్రూగా ఉద్యోగం చేస్తున్న బాధితురాలిని ప్రతిరోజు లాగే క్యాబ్ డ్రైవర్ ప్రశాంత్ కుమార్ ఎయిర్‌పోర్ట్‌కు తీసుకెళ్తున్నాడు. ఎప్పటిలాగే జులై 20వ తేది మధ్యాహ్నం ఎయిర్‌పోర్ట్‌లో నిర్మాణంలో ఉన్న సాంటా మారియా స్కూల్ సమీపంలో నిర్మానుష్య ప్రాంతంలో క్యాబ్ అపేశాడు. క్యాబ్‌లో నుండి కిందకు దిగిన నింధితుడు ప్రశాంత్ కుమార్ వెనక సీట్‌లో కూర్చుని ఉన్న బాధితురాలపై అత్యాచారం చేశాడు.దీంతో బాదితురాలు ప్రతిఘటించడంతో డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడు. వెంటనే బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. సమాచారం అందుకున్న శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం రిమాండ్ కు తరలించి, దర్యాప్తు చేపట్టారు.

# ఎజెండాలో నీట్‌పై చర్చ ఎందుకు లేదు !




**జూలై 22 (ప్రజావినికిడి):**
తప్పు జరిగినప్పుడు ప్రభుత్వంలో ఎవరు ఉంటే వారినే నిందిస్తారు. వారిమీదే విమర్శలు గుప్పిస్తారు. పాలన బ్రహ్మాండంగా చేస్తుంటే..పకడ్బందీగా చర్యలు తీసుకుని ఉంటే నీట్ పేపర్ ఎందుకు లీక్ అవుతుంది. ఎందుకు దుర్మార్గులు పేపర్ అమ్ముకునేందుకు సాహసిస్తారు. ఇలా చేయడం వల్ల ఎందరో విద్యార్థుల జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయి. కొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇదంతా కూడా ప్రభుత్వ వైఫల్యంగానే చూడాలి. అన్ని రాష్ట్రాలు తమంత తాముగా ఎంసెట్ నిర్వహించుకుని, పక్కగా ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తే, దానిని కాదని నీట్‌ను ప్రవేశ పెట్టారు. కేంద్రం ఆంధీనంలోని ఎన్‌టిఎ నీట్ నిర్వహణలో ఎందుకు తప్పుచేసింది. ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించింది. నిజానికి పేపర్లు లీక్ చేసిన వారిని, అమ్ముకున్న వారిని బహిరంగంగా ఉరితీయాలి. ఇకపోతే ప్రస్తుతానికి వస్తే...పేపర్ లీక్‌లో విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్ చేస్తూ వచ్చారు. దీక్షకు దిగారు, కాక్రోచ్ పార్టీ మొదటి డిమాండ్ ఇదే తమ డిమాండ్ అని ప్రకటించింది. ఢిల్లీలో ఆందోళనకు పిలుపును ఇచ్చింది. అయినా ప్రభుత్వం మొద్దునిద్ర వీడలేదు. దీనిపై ప్రధాని స్పందించలేదు. నిరంతరం విదేశీ పర్యటనలతో గడుపుతున్న ప్రధాని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడడం లేదు. పార్లమెంట్ సమావేశాలకు ముందే ప్రధాని స్పందించి, సిజెపి నేతలను పిలిచి మాట్లాడడం, నీట్‌పై తీసుకుంటున్న చర్యలను వివరించడం జరిగివుంటే బాగుండేది. నిజానికి సమస్యలను పరిష్కరించడం అన్నది ప్రజల కోసమే కదా. మరి ఎందుకు పెద్దగా స్పందించలేదన్నదే సమస్య. ఇకపోతే కాక్రోచ్ పార్టీ చేస్తున్న ఆందోళనలను హైజాక్ చేసేందుకు కాంగ్రెస్ , రాహుల్ గాంధీ యత్నించారనే చెప్పాలి. విద్యార్థుల ఆందోళనలో దూరడం ద్వారా సమస్యకు రాజకీయం పులిమారు. రాహుల్‌కు సమస్యల పట్ల చిత్తశుద్ధి కనిపించడం లేదు. పార్లమెంటులో చర్చించి, ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన పెద్దమనిషి రాజకీయ డ్రామాకు తెరతీసారు. ఇకపోతే అధికార పార్టీ నేతలు చేస్తున్న వాదనలో పసలేదు. నీట్ పేపర్ లీక్ అంశంపై కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తోందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. ప్రధాని నివాసం ఎదుట రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన నిరసనపై స్పందించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, ఇది భారత రాజకీయ చరిత్రలో ఒక చీకటి రోజని పేర్కొంటూ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాంగ్రెస్ ఉల్లంఘించిందని విమర్శించారు. విమర్శించ డానికి ఎన్నయినా చెప్పవచ్చు. నిజానికి నీట్ అంశంపై చర్చను ఎజెండాలో పెట్టివుంటే సమస్య వచ్చి ఉండేది కాదు. ఎందుకు అజెండాలో పెట్టలేదో ముందుగా కేంద్రం వివరణ ఇవ్వాలి. మొత్తంగా ఇప్పుడు తప్పెవరిదంటే..అధికార పార్టీదే అని చెప్పాలి. సమస్యపై చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే దేశ రాజధాని ఢిల్లీ ఆందోళనలతో అట్టుడుకుతోంది. సీజేపీ, కాంగ్రెస్ ధర్నాలతో హైటెన్షన్ నెలకొంది. విద్యార్థులపై లాఠిచార్జ్‌కు నిరసనగా.. ప్రధాని నివాసం దగ్గర 3 గంటలపాటు కాంగ్రెస్ మెరుపుధర్నా నిర్వహించింది. పార్లమెంటు వాయిదా తర్వాత పాదయాత్ర చేసిన కాంగ్రెస్ ఎంపీలు.. నేరుగా ప్రధాని నివాస దగ్గరకు వెళ్లి ధర్నా నిర్వహిచారు. నీట్ పేపర్ లీక్‌పై ప్రధాని, హోంమంత్రి, విద్యాశాఖ మంత్రి రాజీనామాకు రాహుల్ డిమాండ్ చేశారు. కాగా.. రాహుల్, ప్రియాంక సహా.. ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఆ తర్వాత రాత్రి విడుదల చేశారు. 'చలో సంసద్' మార్చ్ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనకారులపై పోలీసుల చర్యలు, కాంగ్రెస్ ధర్నా.. తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంగళవారం తొలిసారిగా స్పందించారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ విద్యార్థులను రాజకీయ సాధనంగా వాడుకుంటున్నాయని ఆరోపించారు. నీట్ పేపర్ లీక్ వివాదానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయకుండా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కాంగ్రెస్ గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ప్రధాన్ ఆరోపించారు. పార్లమెంటులో నీట్ అంశంపై సవివరంగా చర్చించడానికి ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినప్పటికీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం వెలుపల నిరసన చేపట్టారని కేంద్ర మంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సమగ్ర చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం తెలియజేసినప్పటికీ, కాంగ్రెస్ ప్రజాస్వామ్య చర్చ కన్నా రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాహుల్ గాంధీకి విద్యార్థులు అవసరం లేదు.. గొడవలు సృష్టించడమే లక్ష్యమంటూ పేర్కొన్నారు.. విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ రాజకీయం చేస్తుందని ఆరోపించారు. విద్యార్థులకు సమాధానాలు, సంస్కరణలు, జవాబుదారీతనం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అంటున్న ధర్మేంద్ర ప్రధాన్ ఇంతకాలం ఎందుకు స్పందించ లేదో చెప్పాలి. విపక్షంలో ఉన్నవారు ఎవ్వరైనా రాజకీయం చేస్తారు. బిజెపి కూడా అదే చేసేది. ప్రజాస్వామ్య నియమాలను, పార్లమెంటరీ సంప్రదాయాలను పాటిస్తే మంచిది. సమస్య ఏదైనా చర్చకు అవకావం రావాలి. ఎందుకంటే ఈ మధ్య కాలంలో పార్లమెంటులో సమర్థవంతంగా చర్చలు సాగడం లేదు. సమస్యలపై ప్రస్తావన జరగడం లేదు.ఇందుకు అధికార పక్షానిదే ప్రధాన బాధ్యత. విద్యార్థులు లేవనెత్తుతున్న సమస్యలపై ప్రభుత్వం చర్చించాలనుకుంటే ఎందుకు ఎజెండాలో పెట్టలేదో చెప్పాలి. ప్రజాస్వామ్యంలోప్రతిపక్ష పార్టీకి నిరసన తెలిపే హక్కు ఉంటుంది. పార్లమెంటులో చర్చలకు అవకాశం రానప్పుడు ఎవ్వరైనా వీధుల్లోనే నిరసనలు తెలుపుతారు. తాము అనుకున్నట్లుగానే పార్లమెంట్ నడవాలని పాలకపక్షం కోరుకోవడం సరికాదు. ప్రజలకు ఏది అవసరమో అది గుర్తించి, చర్చించి, పరిష్కరిస్తే మంచిది.

నీట్‌పై చర్చించి, లీకులు లేకుండా, అన్ని రాష్ట్రాలకు ఆమోదయోగ్యంగా నిర్ణయం తీసుకుంటే మంచిది.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు..





**మహబూబ్ నగర్,(ప్రజా వినికిడి):**
మహబూబ్నగర్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను జాతీయ తెలుగుదేశం పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులు,బక్కని నరసింహులు ఎగురవేశారు.

ఈ సందర్భంగా బక్కని నరసింహులు మాట్లాడుతూ,
నందమూరి తారక రామారావు 1982లో తెలుగుదేశం పార్టీని ప్రారంభించడంజరిగింది. నీతీ,నిజాయతీగా రాష్ట్రాన్ని పాలించి ఎంతో మందికి రాజకీయ అవకాశం కల్పించారని బడుగు,బలహీన వర్గాలకు ఉండడానికి ఇల్లు,కట్టడానికి బట్ట,తినడానికి తిండి,2రూపాలకి కిలో బియ్యం,జనతా వస్త్రాల పంపిణి పటేల్ పట్వారి వ్యవస్థని రద్దు రద్దు చేశారు.మహిళలకు ఆస్తిలో సమానహక్కుకల్పించారు.ప్రజలకు మండలాల ద్వారా పరిపాలన విధానాన్ని తీసుకొచ్చిన మహనీయుడు నలుదిశలా తెలుగువారి ఆత్మా గౌరవాన్ని తెలియజేసిన మారుమూల ప్రాంతాల ప్రజలకు రాజకీయం అంటే తెలియజేసిన నాయకుడు నందమూరి తారక రామారావు అని తదితర సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు.

గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో గతంలో 54 పర్యటించారని తెలిపారు.అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు.

తెలంగాణలో 515 మంది ప్రమాద బీమా లబ్ది పొందారని సుమారు 10,495000 కోట్ల రూపాయలు పార్టీ ద్వారా రాష్ట్రంలో పంపిణీ చేశామని, సగౌరవంగా తెలిపారు.సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్,వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకున్న పార్టీ కార్యకర్తలకు ప్రమాద బీమా 2 లక్షల నుంచి 5 లక్షల పెంచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీ బక్కని నరసింహులు మహబూబ్నగర్ పార్లమెంటు నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రాములు యాదవ్, సాయన్న గౌడ్,బాల్రెడ్డి,మండల నాయకులు శ్రీనివాసులు, మురళి, అంజమ్మ, ఆంజనేయులు, రాఘవేందర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాద మృతుడి కుటుంబానికి సాయం

### రూ. 2 లక్షల ప్రమాద బీమా చెక్కును అందచేత

**మహబూబ్‌నగర్,జూలై 22 (ప్రజావినికిడి):**
ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కేటీ దొడ్డి మండలం కుచ్చినెర్ల గ్రామానికి చెందిన మల్లేశ్ కుటుంబానికి ఎస్‌బీఐ మేనేజర్ సాయిరాం రూ. 2 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫార్మేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మల్లేశ్ తల్లి సత్యమ్మకు బీమా చెక్కును అందించి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ మేనేజర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పీఎంఎస్‌బీవై), ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంఏజేబీవై) పథకాల్లో చేరాలని సూచించారు. స్వల్ప ప్రీమియంతో లభించే ఈ బీమా అపద సమయంలో కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలు బీమా పథకాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ సర్వీస్ మేనేజర్ ఎన్. రామకృష్ణ, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

---------

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### మానసిక వకాసానికి క్రీడలు ఎంతో ముఖ్యం

**నాగర్‌కర్నూల్,జూలై 22 (ప్రజావినికిడి):**
రాష్ట్ర స్థాయి నవోదయ విద్యాలయాల ఖో-ఖో క్రీడా పోటీలు జిల్లాలోని బిజినేపల్లి మండలం వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. అండర్ -14,17,19 విభాగాలలో మూడు రోజుల పాటు జరుగనున్న పోటీలను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు విద్యార్థుల మానసిక, శారీరక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. క్రీడలలో రాణించడం ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని పేర్కొన్నారు. క్రీడాకారులు గెలు పోటములను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగడమే క్రీడాస్ఫూర్తి లక్ష్యమని వివరిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యా యులు, వివిధ రాష్ట్రాల నుంచిన క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

------

## క్లెయిమ్ చేయని ఎల్‌ఐసీ, ఈపీఎఫ్ నిధులు ఇతర అవసరాలకు వాడబోం: కేంద్రం

**ఈ నిధుల వినియోగంపై ఎలాంటి కొత్త ప్రతిపాదన లేదన్న కేంద్రం**

**ఈపీఎఫ్ఓ నిధుల విషయంలోనూ మార్పు లేదని స్పష్టీకరణ**

**ఎల్ఐసీలో రూ.7,318.50 కోట్ల క్లెయిమ్ చేయని నిధులు**

**ఈపీఎఫ్ఓలో రూ.9,330.56 కోట్ల ఇనాపరేటివ్ నిధులు**

**లబ్ధిదారులను గుర్తించేందుకు చర్యలు కొనసాగుతున్నాయన్న కేంద్రం**




**జూలై 22 (ప్రజావినికిడి):**
ఎల్ఐసీలో క్లెయిమ్ చేయకుండా మిగిలిపోయిన నగదు, ఈపీఎఫ్ఓలోని నిర్వీర్య (ఇనాపరేటివ్) ఖాతాల్లో ఉన్న నిధులను ఇతర అవసరాలకు వినియోగించే ప్రతిపాదన ఏదీ లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం ప్రకారమే ఈ నిధులను నిర్వహిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. 2024 జూన్ 19న ఐఆర్‌డీఏఐ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం.. పదేళ్లకు పైగా క్లెయిమ్ చేయని బీమా మొత్తాలను సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ ఫండ్ (ఎస్‌సీడబ్ల్యూఎఫ్)కు బదిలీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. 2026 మార్చి 31 నాటికి ఎల్ఐసీలో మొత్తం రూ. 7,318.50 కోట్లు క్లెయిమ్ చేయని నిధులు ఉన్నాయని వెల్లడించారు. ఇందులో పాలసీదారులకు చెందిన రూ. 5,564.55 కోట్లు, వాటిపై వచ్చిన ఆదాయం రూ. 1,753.95 కోట్లు ఉన్నట్లు పేర్కొన్నారు.

అలాగే ఈపీఎఫ్ఓలో క్లెయిమ్ చేయని ఖాతాలు ఏవీ లేవని, అయితే లావాదేవీలు లేక నిర్వీర్యంగా మారిన ఖాతాల్లో రూ. 9,330.56 కోట్లు ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. ఈ నిధుల అసలైన లబ్ధిదారులను గుర్తించి వారికి అందించేందుకు ఎల్ఐసీ, ఈపీఎఫ్ఓ ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయని వివరించింది.

ఎల్ఐసీ తన వెబ్‌సైట్ ద్వారా క్లెయిమ్ చేయని మొత్తాలను తెలుసుకునే అవకాశం కల్పించడంతో పాటు ఎస్ఎంఎస్‌లు, లేఖలు, ఏజెంట్లు, బీమా సఖీల ద్వారా పాలసీదారులు, నామినీలను సంప్రదిస్తోందని ప్రభుత్వం తెలిపింది. మరోవైపు ఆధార్‌తో అనుసంధానమైన రూ. 1,000లోపు నిర్వీర్య ఈపీఎఫ్ ఖాతాలను ఆటోమేటిక్‌గా సెటిల్ చేసే పైలట్ ప్రాజెక్టును కూడా ఈపీఎఫ్ఓ ప్రారంభించినట్లు వెల్లడించింది.

## దాశరథికి కెసిఆర్ శ్రద్ధాంజలి

### అస్తిత్వ స్ఫూర్తిని కొనసాగిద్దామని పిలుపు



**హైదరాబాద్,జూలై 22 (ప్రజావినికిడి)::** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తన కలాన్ని, గళాన్ని వినిపించిన కవి, రచయిత దాశరథి కృష్ణమాచార్యులు అందించిన తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ స్ఫూర్తి కొనసాగిద్దాం అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. దాశరథి జయంతి సందర్భంగా కే చంద్రశేఖర్ రావు ఘన నివాళులు అర్పించారు. వారి కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. జైలు గోడల నడుమ బంధీ అయికూడా..'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అంటూ గర్జించిన తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ సమర యోధుడు దాశరథి అని కేసీఆర్ కొనియాడారు. కృష్ణమాచార్యుల త్యాగాలను, తెలంగాణ అస్తిత్వం కోసం వారు చేసిన సాహితీ పోరాట కృషిని గుర్తించి, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం వారి జయంతిని అధికారికంగా నిర్వహిస్తూ, వారి పేరున సాహితీ పురస్కారాన్ని నెలకొల్పిందనీ తెలిపారు. తెలంగాణ అస్తిత్వం ప్రమాదంలో పడింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఆత్మగౌ రవం, అస్తిత్వ పరిరక్షణ కోసం రాజులనే ఎదిరించిన కలం వీరుడు దాశరథి కృష్ణమాచార్యులు అందించిన స్ఫూర్తి తెలంగాణ సమాజానికి నేటి అవసరం అని కేసీఆర్ స్పష్టం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# తిరిగి జట్టులోకి వచ్చిన కమిన్స్, హేజిల్‌వుడ్, లైయాన్

## • బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌కు ఆస్ట్రేలియా జట్టు ప్రకటన

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆస్ట్రేలియా.. వరుసగా మూడోసారి డబ్ల్యూటీసీ ఫైనల్ చేరేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్ కోసం బలమైన జట్టును బరిలోకి దింపుతోంది. వచ్చే నెలలో జరగనున్న ఈ మ్యాచ్‌లకు సంబంధించి క్రికెట్ ఆస్ట్రేలియా తాజాగా జట్టును ప్రకటించింది. ప్యాట్ కమిన్స్ సారథ్యంలో 13 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. గాయం నుంచి కోలుకున్న జోష్ హేజిల్‌వుడ్, స్పిన్నర్ నాథన్ లైయాన్ తిరిగి జట్టులోకి వచ్చారు. ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ 2025-27లో భాగంగా స్వదేశంలో బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌తో ఆ జట్టు సీనియర్లు పునరాగమనం చేయనున్నారు. గాయాల కారణంగా సుదీర్ఘ ఫార్మాట్‌కు దూరమైన ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, నాథన్ లైయాన్ బంగ్లా సిరీస్‌తో ఎంట్రీ ఇవ్వనున్నారు. ప్రస్తుతానికి 13 మందితో స్క్వాడ్‌ను ఎంపిక చేశామని, అవసరాన్ని బట్టి మార్పులు చేస్తామని, అందుకోసం తమ వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయని చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీ పేర్కొన్నాడు.ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో ఆస్ట్రేలియా, ఎనిమిది మ్యాచ్‌లలో ఏడు విజయాలు, ఒక ఓటమితో, 87.50 విజయ శాతంతో పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో ఉంది. బంగ్లాదేశ్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి.. అగ్రపీఠాన్ని మరింత పదిలం చేసుకోవాలని ఆ జట్టు భావిస్తోంది. ఆస్ట్రేలియా వచ్చే 8 నెలల వ్యవధిలో 14 టెస్టులు ఆడనుంది. ఇందులో భారత్ వేదికగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కూడా జరగనుంది. మరోవైపు బంగ్లాదేశ్ జట్టు 18 ఏళ్ల తర్వాత టెస్టులు



ఆడేందుకు ఆస్ట్రేలియాకు వెళ్తోంది. ఆగస్టు 13 నుంచి ఆగస్టు 26 వరకు ఇరుజట్ల మధ్య రెండు టెస్టుల సిరీస్ జరుగనుంది.బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్టు: ప్యాట్‌పాట్ కమిన్స్ (కెప్టెన్), స్కాట్ బోలాండ్, అలెక్స్ కేరీ, కామెరూన్ గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మార్నస్ లాబుషేన్, నాథన్ లియాన్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, జేక్ వెదరాల్డ్, బ్యూ వెబ్‌స్టర్

# కేఎల్ రాహుల్ బ్యాటింగ్ ఆర్డర్ మార్పుపై విమర్శలు

## • టీమిండియాపై మాజీ కెప్టెన్ క్రిస్ శ్రీకాంత్ ఆగ్రహం

లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో వన్డేలో కేఎల్ రాహుల్‌ను నంబర్ 6 స్థానంలో బ్యాటింగ్‌కు పంపడంపై భారత మాజీ కెప్టెన్ క్రిస్ శ్రీకాంత్ అసహనం వ్యక్తం చేశారు. ఈ మ్యాచ్‌లో 388 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 27 పరుగుల తేడాతో ఓడిపోయింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-2తో కోల్పోయింది. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన ఆయన.. రాహుల్ బ్యాటింగ్ స్థానాన్ని మార్చడంపై ప్రశ్నలు లేవనెత్తారు. "అంత భారీ లక్ష్యాన్ని ఛేదించేటప్పుడు ఎవరైనా కేఎల్ రాహుల్‌ను నంబర్ 6 స్థానంలో పంపుతారా? క్లిష్టమైన పరిస్థితుల్లో లక్ష్య ఛేదనలో అతడు జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు కదా. రాహుల్ నంబర్ 6 లేదా 7 స్థానంలో బ్యాటింగ్ చేసే ఆటగాడా? ఇది చాలా అన్యాయం. అతడి బాడీ లాంగ్వేజ్ కూడా ఏదో ఆందోళనలో ఉన్నట్లుగా అనిపించింది" అని క్రిస్ శ్రీకాంత్ పేర్కొన్నారు. సంజూ శాంసన్, వైభవ్ సూర్యవంశీల విషయంలో ఎలాగైతే తప్పులు చేశారో ఇప్పుడు కేఎల్ రాహుల్ విషయంలోనూ అలాగే చేస్తున్నారు. ఒకవేళ లార్డ్స్ వన్డేలో కేఎల్ రాహుల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి ఉంటే 2023 ప్రపంచకప్ మాదిరిగా విరాట్ కోహ్లీకి తోడుగా నిలిచేవాడు. రాహుల్ వేగంగా పరుగులు రాబడతాడు. కానీ, మ్యాచ్ దాదాపు ముగిసిపోయిన తర్వాత అతడిని బ్యాటింగ్‌కు పంపారు. ఓవర్‌కు 15 పరుగులు అవసరమైనప్పుడు అక్షర్ పటేల్‌తో కలిసి రాహుల్ మ్యాచ్‌ను గెలిపిస్తాడా?" అని శ్రీకాంత్



ప్రశ్నించారు. కాగా భారత్ స్కోరు 304/4 వద్ద ఉన్నప్పుడు రాహుల్ బ్యాటింగ్‌కు వచ్చాడు. అప్పటికి ఓవర్‌కు దాదాపు 15 పరుగులు అవసరమయ్యాయి. ఈ సమయంలో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో రాహుల్ ఔట్ అయ్యాడు. 12 బంతుల్లో 8 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. ఈ వన్డే సిరీస్‌లో రాహుల్ కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడారు. తొలి వన్డేలో ఒక పరుగు చేసిన అతడు, లార్డ్స్‌లో జరిగిన సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌లో 12 పరుగులు చేశారు. గాయం కారణంగా రెండో వన్డేకు దూరమయ్యాడు.

# యూకే పిచ్‌లు సవాల్ విసురుతాయి

## అందుకే అక్కడ మేం ఓడిపోయాం

## భారత యువ క్రికెటర్ తిలక్ వర్మ

భారత క్రికెట్ జట్టులో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, ప్రస్తుతం జింబాబ్వే పర్యటనలో వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తెలుగు కుర్రాడు తిలక్ వర్మ విదేశీ పర్యటనలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు అభిమానుల నుంచి భారీ అంచనాలు ఉంటాయని చెప్పాడు. ఇదే సమయంలో జట్టు యాజమాన్యం నుంచి బాధ్యతలు ఉంటాయని తెలిపాడు. ఇటీవల ముగిసిన ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలలో వాతావరణం, పిచ్ పరిస్థితులు ఎంతో భిన్నంగా ఉన్నాయని తిలక్ అభిప్రాయపడ్డాడు. కాగా గత రెండేళ్లలో అంటే టీ20 ప్రపంచకప్ 2024 జరిగిన తర్వాత, భారత జట్టు ఆడిన మ్యాచ్‌లలో మెజారిటీ ఆసియా ఖండంలోనే జరిగాయి. ఈ పరిస్థితుల్లో స్వదేశీ పిచ్‌లతో పాటు ఉపఖండంలోని అనుకూలమైన మైదానాల్లో ఎక్కువగా ఆడిన తర్వాత, నేరుగా విదేశీ పరిస్థితులకు



మారి అక్కడ ఆడటం సవాల్‌తో కూడుకున్న విషయమని తిలక్ వర్మ అన్నాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్, ఐర్లాండ్ వంటి దేశాల్లో బంతి అనూహ్యంగా స్వింగ్ అవ్వడం, సీమ్ కావడం వల్ల బ్యాటర్లు తమ శైలిని మార్చుకోవాల్సి వస్తుందని అతడు వెల్లడించాడు. ఇదే సమయంలో ఇంగ్లాండ్ జట్టును తిలక్ వర్మ ప్రశంసించాడు. టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్స్ వరకు వెళ్లిన ఇంగ్లాండ్ ఎంత అత్యుత్తమమైన జట్టో అందరం చూశామని అతడు గుర్తు చేశాడు. అంతటి పటిష్టమైన జట్టును, వారి సొంత గడ్డపై ఎదుర్కోవడం సవాల్ విసురుతుందని వివరించాడు. విదేశీ వేదికలపై అగ్రశ్రేణి జట్లతో ఆడేటప్పుడు దక్కే అనుభవం యువ ఆటగాళ్లకు భవిష్యత్‌లో ఉపయోగపడుతుందని.. సవాళ్లను ఎదుర్కొనే మానసిక దృఢత్వాన్ని పెంచుతుందని పేర్కొన్నాడు. ప్రస్తుతం జింబాబ్వే పర్యటనలో ఉన్న భారత యువ జట్టుకు తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఈ పర్యటన ద్వారా మళ్లీ పాత ఫామ్‌ను అందుకోవాలని చూస్తున్నాడు. విదేశీ పర్యటనలలో ఎదురైన ఓటములు, కష్టమైన పరిస్థితుల నుంచి పాఠాలు నేర్చుకుని.. మెరుగ్గా రాణిస్తామని ధీమా వ్యక్తం చేశాడు. ఐర్లాండ్ చేతిలో 0-2, ఇంగ్లాండ్ చేతిలో 0-4 తేడాతో భారత్.. టీ20 సిరీస్‌లలో ఓడిపోయింది. జులై 23 నుంచి భారత్, జింబాబ్వే టీ20 సిరీస్ ప్రారంభం కానుంది.



# వైభవ్ ఆటగాడిని చూడలేదు

## • సూర్యవంశీపై హర్భజన్ సింగ్ ప్రశంసల జల్లు

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీపై మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. వైభవ్ లాంటి ఆటగాడిని తాను ఇప్పటివరకు చూడలేదని కొనియాడాడు. వైభవ్ అత్యంత ప్రతిభావంతమైన ఆటగాడని, గతంలో ఏ ఆటగాడు సాధించని ఘనతను అందుకుంటున్నాడని కితాబిచ్చాడు.ఇంగ్లండ్ పర్యటనలో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన వైభవ్ సూర్యవంశీ మరో కీలక పోరుకు సిద్దమయ్యాడు. ఇంగ్లండ్‌తో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విఫలమైన వైభవ్.. జింబాబ్వేతో మూడు టీ20ల సిరీస్‌లో బరిలోకి దిగనున్నాడు. గురువారం హరారే వేదికగా జరిగే మ్యాచ్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్ నేపథ్యంలో జియోస్టార్ షోలో మాట్లాడిన హర్భజన్ సింగ్.. వైభవ్ సూర్యవంశీ ఫియర్‌లెస్ బ్యాటింగ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ ఆడుతున్నట్లు గతంలో ఎవరూ ఆడలేదు. అతను అసాధారణ నైపుణ్యం కలిగిన ప్లేయర్. ఇలాంటి ఆటగాడిని నేను ఇప్పటి వరకు చూడలేదు. ఒకప్పటి యువతకు.. ఇప్పటి కుర్రాళ్లకు మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం మీడియా, సోషల్ మీడియా. అప్పట్లో కూడా ఇలాంటి ఆటగాళ్లు ఉన్నారేమో. కానీ ఈ రోజుల్లో సోషల్ మీడియా ద్వారా ఎక్కువగా వెలుగులోకి వస్తున్నారు.ఫియర్‌లెస్ మనస్తత్వం, తమకు నచ్చే విధంగా ఆడే ఆటగాళ్లను జనాలు అంగీకరించడమే ఆటలో వచ్చిన అతి పెద్ద మార్పు.'అని హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు.వైభవ్ ఐపీఎల్ అరంగేట్రానికి ముందు జరిగిన ఓ సంఘటనను కూడా హర్భజన్ సింగ్ ఈ సందర్భంగా గుర్తు చేశాడు. 'రాజస్థాన్ రాయల్స్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ ఉన్న సమయంలో వైభవ్ సూర్యవంశీని తొలి బంతిని ఎలా ఆడుతావు? అని అడిగాడు. దానికి వైభవ్.. అది నా జోన్‌లో ఉంటే సిక్స్ బాదుతానని బదులిచ్చాడు. అన్నట్లుగానే శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో తొలి బంతినే సిక్స్ బాది తన ఐపీఎల్ కెరీర్‌ను ఘనంగా ప్రారంభించాడు. ఇది వైభవ్ ఫియర్‌లెస్ మనస్తత్వాన్ని తెలియజేస్తోంది'అని తెలిపాడు. తన కెరీర్‌లో సచిన్ టెండూల్కర్ ఇచ్చిన సలహాను ఎప్పటికీ మర్చిపోనని హర్భజన్ సింగ్ గుర్తు చేసుకున్నాడు. 'క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ నాకు ఇచ్చిన సలహాను నేను ఎప్పటికీ మర్చిపోను.'నీ క్రికెట్ ప్రయాణంలో ఎన్నో ఆటంకాలు ఎదురవుతాయి. ఎన్నో విషయాలు నీ దారిలోకి వస్తాయి. కానీ ఎటువైపు నీ మనసును మళ్లించకుండా ఆటపై మాత్రమే దృష్టిని పెట్టాలి. ఇలా కొనసాగితేనే ఈ ప్రపంచంలో నిన్ను ఎవరూ ఆపలేరు. నువ్వు ఏది అవ్వాలనుకున్నా.. ఏది చేయాలనుకున్నా.. నువ్వు సరైన మార్గంలో నడిస్తేనే.. అన్ని రకాల గౌరవం, కీర్తిని పొందుతావు.'అని సచిన్ పాజీ నాకు చెప్పాడు.'అని హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు. ఇదే సలహాను వైభవ్ సూర్యవంశీతో పాటు ఈ తరం యువ ఆటగాళ్లకు ఇవ్వాలనుకుంటున్నాను. 'ఆటపైనే ఫోకస్ పెట్టాలి. ఆట కంటే మనం పెద్ద కాదనే విషయాన్ని గ్రహించాలి. ఈ ఆట వల్లే మనం ఈ స్థాయికి వచ్చామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. నీ వైఖరి సరిగ్గా లేకపోతే.. ఈ ఆట ఏంత ఇచ్చిందో అంతే వేగంగా వెనక్కి తీసుకుంటుంది.'అని హర్భజన్ సింగ్ హెచ్చరించాడు.

# నేటి నుంచి కామన్‌వెల్త్ క్రీడలు

## • 11 రోజులు, 10 క్రీడాంశాలు, 215 మెడల్ ఈవెంట్స్



**గ్లాస్గో (స్కాట్లాండ్) :** స్కాట్లాండ్‌లోని పోర్ట్‌నగరం కామన్‌వెల్త్ క్రీడలకు స్పోర్ట్స్ క్యాపిటల్‌గా మారింది!. 2014లో కామన్‌వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చిన గ్లాస్గో నగరం.. 2026 క్రీడల ఆతిథ్యం నుంచి ఆస్ట్రేలియా తప్పుకోవటం మరోసారి నిర్వహణ బాధ్యతలను తీసుకుంది. ఆర్థిక సవాళ్లు, నిర్వహణ వ్యయ భారం కామన్‌వెల్త్ క్రీడలను కళ తప్పేలా చేశాయి. 11 రోజులు, 10 క్రీడాంశాలు, 215 మెడల్ ఈవెంట్లతో నేటి నుంచి కామన్‌వెల్త్ క్రీడలు ఆరంభం కానున్నాయి. బ్రిటీష్ పాలిత దేశాలు పోటీపడే ఈ క్రీడల్లో ఈసారి 74 దేశాల నుంచి సుమారు 3 వేల మంది క్రీడాకారులు పోటీపడుతున్నారు. నేటి ఆరంభ వేడుకలతో పోటీలు ప్రారంభం కానుండగా.. ఆగస్టు 2న ముగింపు వేడుకలతో క్రీడలు ముగియనున్నాయి. 2022లో బర్మింగ్‌హామ్ కామన్‌వెల్త్ క్రీడల్లో 20 క్రీడాంశాలు ఉండగా.. తాజాగా గ్లాస్గోలో వాటిని 10కు కుదించారు. బాస్కెట్‌బాల్, ఆర్టిస్టిక్స్ జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, బౌల్స్, బాక్సింగ్, జూడో, నెట్‌బాల్, స్విమ్మింగ్, ట్రాక్ సైక్లింగ్, వెయిట్‌లిఫ్టింగ్‌లో 74 దేశాల క్రీడాకారులు పోటీపడనున్నారు. పారా విభాగంలో ఆరు క్రీడాంశాల్లో పోటీలు జరుగుతాయి. తొలి రోజు పోటీల్లో బౌల్స్, పారా బౌల్స్ ఈవెంట్లు జరుగనున్నాయి. గ్లాస్గో కామన్‌వెల్త్ క్రీడలకు భారత్ 125 మందితో కూడిన బలమైన జట్టును పంపిస్తోంది. ఒలింపిక్ పతక విజేతలు నీరజ్



# సింధు, సేన్ ముందంజ


**చాంగ్జౌ :** జపాన్ ఓపెన్ టైటిల్ గెలిచిన జోష్‌లో ఉన్న స్టార్ షట్లర్ పీవీ సింధు.. చైనా ఓపెన్‌నూ విజయంతో ఆరంభించింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో సింధు.. 21-14, 9-21, 21-10తో భారత్‌కే చెందిన యువ షట్లర్ ఉన్నతి హుడాను ఓడించి ప్రిక్వార్టర్స్‌కు చేరుకుంది.పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్.. 22-20, 15-21, 21-14తో యుశి టనాక (జపాన్)ను చిత్తుచేశాడు. మరో పోరులో భారత యువ సంచలనం ఆయుష్ శెట్టి.. 21-17, 5-21, 21-17తో ప్రపంచ 11వ ర్యాంకర్ అల్వి ఫర్హాన్ (ఇండోనేషియా)కు షాకిచ్చాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జంటతో పాటు మెన్స్ డబుల్స్‌లో అర్జున్-హరిహరన్ జోడీ తొలి రౌండ్‌కే ఇంటిబాట పట్టింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఇంటర్‌లోనే లవ్‌లో పడ్డ రాజమౌళి

స్టార్ డైరెక్టర్‌గా ఉన్నత శిఖరాలకి ఎదిగిన రాజమౌళి కూడా ఒకప్పుడు సాధారణ విద్యార్థే. అయితే ఆయన గతంలో చెప్పిన తన తొలి ప్రేమ జ్ఞాపకాలు మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక పాత ఇంటర్వ్యూలో రాజమౌళి తన ఇంటర్ రోజుల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సమయంలో తన క్లాస్‌లో ఉన్న ఓ అమ్మాయిని ఎంతో ఇష్టపడినట్లు ఆయన వెల్లడించారు. అయితే ఆమెపై ఉన్న అభిమానాన్ని లేదా ప్రేమను నేరుగా చెప్పే ధైర్యం మాత్రం తనకు ఎప్పుడూ రాలేదని చెప్పారు. తనకు ఆ అమ్మాయి అంటే ఇష్టమని క్లాస్‌లోని దాదాపు అందరికీ తెలుసని, స్నేహితులు కూడా ఆ విషయంపై తనను ఆటపట్టించేవారని గుర్తుచేసుకున్నారు. అయినప్పటికీ ఏడాది మొత్తం గడిచిపోయే వరకు ఆమెతో మాట్లాడే అవకాశం రాలేదని తెలిపారు. చివరికి విద్యా సంవత్సరం ముగిసే సమయానికి ఒక్కసారి ధైర్యం చేసి ఆమెతో మాట్లాడానని చెప్పారు. తన ముందు కూర్చున్న ఆ అమ్మాయిని పేరు పెట్టి పిలుస్తూ 'ట్యూషన్ ఫీజు కట్టావా?' అని మాత్రమే అడిగానని తెలిపారు. ఆమె ఒక్కసారిగా వెనక్కి తిరిగి తన వైపు చూసిన ఆ క్షణం ఇప్పటికీ తన మదిలో నిలిచిపోయిందని, ఆ ఒక్క చూపు కోసం చాలా రోజులుగా ఎదురుచూశానని రాజమౌళి భావోద్వేగంగా చెప్పుకొచ్చారు. ఆ సంఘటన జరిగినప్పుడు రాజమౌళి ఏలూరులో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారని తెలుస్తోంది. అనంతరం కొంతకాలం చదువుకు విరామం ఇచ్చిన ఆయన, తర్వాత ఇంటర్ రెండో సంవత్సరం పూర్తి చేశారు. ఆ తర్వాత సినీ రంగంలో అడుగుపెట్టి రచయితగా, దర్శకుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. సినీ పరిశ్రమలో స్థిరపడిన తర్వాత తమ కుటుంబానికి సన్నిహితంగా ఉన్న కుటుంబానికి చెందిన ఫ్యాషన్ డిజైనర్ రమను ప్రేమ వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి రమ ఆయన వ్యక్తిగత జీవితంలోనే కాకుండా వృత్తిపరమైన ప్రయాణంలోనూ ఎంతో సపోర్ట్‌గా నిలుస్తున్నారు.






## రంభ ఊర్వశి మేనక నుంచి సాంగ్ విడుదల

అల్లరి నరేశ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'రంభ ఊర్వశీ మేనక'. చంద్రమోహన్ చింతడ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో సురభి కథానాయికగా కనిపించనున్నారు. సెప్టెంబర్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమాలోని 'నా కంటి మీద కునుకే'అంటూ సాగే పాటను విడుదల చేశారు. భాస్కరభట్ల రవికుమార్ లిరిక్స్ అందించిన ఈ పాటను ధనుంజయ్ ఆలపించారు.

## స్పిరిట్ 40శాతం షూటింగ్ పూర్తి

### కీలక అప్‌డేట్ ఇచ్చిన సందీప్ వంగా

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం స్పిరిట్ పై అభిమానుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. సినిమా ప్రకటించిన నాటి నుంచి ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, తాజాగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా షూటింగ్ పురోగతిపై కీలక సమాచారం వెల్లడించారు. అమెరికాలోని నార్త్ కరోలినాలో జరిగిన తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందీప్ రెడ్డి వంగా, అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'స్పిరిట్' అప్డేట్‌ను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కూడా పాల్గొన్నారు. వేదికపై మాట్లాడిన సందీప్ రెడ్డి వంగా, 'స్పిరిట్' చిత్రీకరణ ఇప్పటికే 40 శాతం పూర్తయిందని వెల్లడించారు. అంతేకాదు, ఈ సినిమా ప్రతి ప్రేక్షకుడికి నచ్చేలా రూపొందిస్తున్నామని, ప్రభాస్ అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సందీప్ చేసిన ఈ ప్రకటనతో ప్రభాస్ అభిమానులు సోషల్ మీడియాలో సంబరాలు చేసుకుంటున్నారు. సినిమా షూటింగ్ వేగంగా సాగుతుండటంతో విడుదలపై కూడా త్వరలో మరిన్ని అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో ప్రభాస్ ఓ పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నట్లు సమాచారం. అకాడమీ టాపర్‌గా ఎదిగిన ఓ పోలీస్ అధికారి జీవితంలో జరిగే అనూహ్య పరిణామాలు, అతనిపై వచ్చిన ఆరోపణలు, వాటి వెనుక ఉన్న అసలు నిజం కథలో కీలకంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ సరసన బాలీవుడ్ నటి తృప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రకాష్ రాజ్, వివేక్ ఒబెరాయ్, కాంచన తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. టీ-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ సంస్థలు సంయుక్తంగా ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.





## సంక్రాంతి బరి నుంచి చిరు తప్పకున్నారా ?

ఒకప్పుడు సంక్రాంతి అంటే తెలుగు సినీ పరిశ్రమకు పెద్ద పండుగగా భావించేవారు. ఆ సీజన్‌లో సినిమా విడుదలైతే భారీ వసూళ్లు ఖాయమనే నమ్మకం నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లలో ఉండేది. కానీ గత కొన్నేళ్లుగా పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఒకేసారి పలువురు స్టార్ హీరోల సినిమాలు బరిలోకి దిగుతుండటంతో థియేటర్ల కోసం తీవ్ర పోటీ నెలకొంటోంది. ఫలితంగా స్క్రీన్లు పంచు కోవాల్సి రావడం, కలెక్షన్లు విడిపోవడం వల్ల ఆశించిన స్థాయిలో లాభాలు రావడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న భారీ చిత్రంపై ఓ ఆసక్తికర ప్రచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మొదట ఈ సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని చిత్రబృందం భావించినప్పటికీ, ప్రస్తుతం ఆ నిర్ణయాన్ని పునఃసమీక్షిస్తున్నట్లు టాలీవుడ్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద గరిష్ట స్థాయిలో వసూళ్లు రావాలంటే పోటీ లేకుండా సోలోగా విడుదల చేయడం ఉత్తమమనే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు సమాచారం. సంక్రాంతి సమయంలో కనీసం రెండు లేదా మూడు పెద్ద సినిమాలు విడుదలయ్యే అవకాశాలు ఉండటంతో, కలెక్షన్లపై ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారట. అందుకే సంక్రాంతి రేసు నుంచి తప్పుకుని సమ్మర్ లేదా మరో అనుకూలమైన ఫెస్టివల్ సీజన్‌లో సినిమాను విడుదల చేసే అంశంపై అంతర్గతంగా చర్చలు జరుగుతున్నాయని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే ఈ ప్రచారాలపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.



## వారానికి 4 రోజులే పనా?.. భారతదేశానికి అది సాధ్యం కాదు: నటుడు విక్రాంత్ మాస్సే

ఉత్తర యూరప్ దేశాల్లో మాదిరిగా వారానికి నాలుగు రోజులే పనిచేసే 'ఫోర్-డే వర్క్ వీక్' నమూనా ప్రస్తుతానికి భారతదేశానికి అస్సలు సరిపడదని ప్రముఖ నటుడు విక్రాంత్ మాస్సే అభిప్రాయపడ్డారు. తన రాబోయే వెబ్ సిరీస్ 'ముసాఫిర్ కేఫ్' ప్రమోషన్ల సందర్భంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆయన పనివేళలు, వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌పై తన స్పష్టమైన అభిప్రాయాలను పంచుకున్నారు. మనది ఇంకా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని, యువ ప్రతిభ కలిగిన ఈ ప్రజాస్వామ్య దేశం అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి వచ్చే 40 నుంచి 50 ఏళ్ల పాటు ఎంతో కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ముఖ్యంగా వినోద పరిశ్రమ గురించి మాట్లాడిన విక్రాంత్, సినీ నిర్మాణం అత్యంత వ్యయంతో కూడుకున్న వ్యవహారమని వ్యాఖ్యానించారు. షూటింగ్‌లో 12 గంటల షిఫ్ట్ ఉన్నప్పటికీ, నిజానికి కేవలం నాలుగు లేదా ఐదు గంటలు మాత్రమే కెమెరా ముందు పనిచేస్తామని వివరించారు. బడ్జెట్ పరిమితులు, ప్రాక్టికల్ పరిస్థితుల కారణంగా కొన్నిసార్లు 16 నుంచి 17 గంటలు కూడా పనిచేయాల్సి వస్తుందని తెలిపారు. రుచిర్ అరుణ్ దర్శకత్వంలో మహిమా మక్వానా, వేదిక పింటోలతో కలిసి విక్రాంత్ నటించిన ప్రేమకథా చిత్రం 'ముసాఫిర్ కేఫ్' జులై 24న నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో విడుదల కానుంది. ఇందులో చందర్ పాత్రలో తన నటన కొత్త భావోద్వేగాలను ఆవిష్కరిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



## విజయ్ 'జన నాయగన్'పై అనిల్ రావిపూడి ఆసక్తికర వ్యాఖ్యలు


తమిళనాడు ముఖ్యమంత్రి, స్టార్ హీరో విజయ్ నటించిన పొలిటికల్ డ్రామా 'జన నాయగన్' చిత్రంపై టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తెలుగు, తమిళ సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ సినిమాపై ఆయన తన అభిప్రాయాలను పంచుకోవడంతో సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు దీనిపై జోరుగా చర్చిస్తున్నారు. అనిల్ రావిపూడి మాట్లాడుతూ, 'జన నాయగన్' చిత్రంపై తనకున్న అంచనాలను వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పలు అంశాలు ప్రేక్షకుల్లో తీవ్ర కుతూహలాన్ని పెంచుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. విజయ్ సినిమాపై మరో పరిశ్రమకు చెందిన ప్రముఖ దర్శకుడు ఈ విధంగా స్పందించడం ప్రాధాన్యత సంతరించుకుంది. నందమూరి బాలకృష్ణ, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వచ్చిన 'భగవంత్ కేసరి' చిత్రమే ఈ సినిమాకు స్ఫూర్తి అని దర్శకుడు హెచ్. వినోద్ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన అనిల్ రావిపూడి భగవంత్ కేసరిలోని కొన్ని సన్నివేశాలను మాత్రమే 'జన నాయగన్' కోసం తీసుకున్నారని స్పష్టం చేశారు. విజయ్ స్టార్‌డమ్‌కు తగిన రీతిలో దర్శకుడు వినోద్ ఈ చిత్రాన్ని అత్యద్భుతంగా తెరకెక్కించారని ఆయన కొనియాడారు.






## నన్ను అపార్థం చేసుకున్నారు

### నాకెలాంటి సర్జరీ జరగలేదన్న బిగ్‌బి



బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఇటీవల చేసిన సోషల్ మీడియా పోస్ట్ దేశవ్యాప్తంగా ఆందోళనకు గురిచేసిన సంగతి తెలిసిందే. శస్త్రచికిత్స, ఐసీయూ, కోలుకునే పక్రియ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలతో అమితాబ్‌కు సర్జరీ జరిగిందని అభిమానులు భావించారు. అయితే ఈ ప్రచారాలపై తాజాగా ఆయన స్వయంగా స్పందిస్తూ పూర్తి క్లారిటీ ఇచ్చారు. బిగ్ బీ తన బ్లాగ్‌లో శస్త్రచికిత్స అనంతరం కోలుకోవడం ఎంత కష్టమో వివరిస్తూ ఓ పోస్ట్ చేశారు. దీంతో ఆయన ఇటీవల ఆస్పత్రిలో చికిత్స పొందారని, సర్జరీ చేయించుకున్నారని వార్తలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆ పోస్టు వెనుక అసలు ఉద్దేశాన్ని అమితాబ్ వివరించారు. నాకు ఎలాంటి శస్త్రచికిత్స జరగలేదు. నేను పూర్తిగా ఆరోగ్యంగానే ఉన్నాను. నా పోస్ట్‌ను చాలా మంది తప్పుగా అర్థం చేసుకున్నారు అని ఆయన స్పష్టం చేశారు. శస్త్రచికిత్స తర్వాత ఐసీయూ నుంచి ఇంటికి వచ్చిన వ్యక్తి ఎదుర్కొనే క్లిష్ట పరిస్థితులను కేవలం ఒక ఉదాహరణగా మాత్రమే ప్రస్తావించానని చెప్పారు. ఇటీవల జరిగిన అర్జెంటీనా?స్పెయిన్ ఫిఫా మ్యాచ్‌ను ఉద్దేశించే ఆ వ్యాఖ్యలు చేశానని అమితాబ్ వెల్లడించారు. ఒక ఛాంపియన్ ఓడిపోయిన తర్వాత తిరిగి నిలబడటం ఎంత కష్టమో చెప్పాలనుకున్నాను. ఫిఫా ఫైనల్‌లో స్పెయిన్ చేతిలో అర్జెంటీనా ఓడిన తర్వాత మెస్సి పరిస్థితిని ఊహించుకుని ఆ పోస్ట్ రాశాను. కానీ, అది నా ఆరోగ్యానికి సంబంధించినదిగా అందరూ భావించారు అని వివరించారు. అమితాబ్ ఇచ్చిన ఈ వివరణతో అభిమానులు ఊపిరిపీల్చుకున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613